

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా








సంపుటి : 5 సంచిక : 194 గురువారం 25- 04 - 2024 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 9 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


## బిజెపి అభ్యర్థి భూ బకాసురుడు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మడికొండలో బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన జాతర సభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పదేళ్ల చీకట్ల నుండి మండే సూర్యుడిలా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రనికి వెలుగులు తెచ్చారు. రాహుల గాంధీ జోడో యాత్ర చేస్తుంటే, బీజేపీ భారత్ తోడో యాత్ర చేస్తుంది. బీజేపీ ప్రజల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుతుంది. ఓట్ల కోసం వచ్చే బిజెపి నాయకులను ఇక్కడ వారు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలు ప్రశ్నించాలి. దేశ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ త్యాగాల చరిత్ర కలిగి ఉంది. దేశానికి దశాదిశను చూపిస్తూ అభివృద్ధి, సంక్షేమం వైపు నడిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీది. బీజేపీ పాలనలో చర్చిలు, మసీదుల పైకి బుల్లోజర్ లను ఎక్కిస్తూ కూల్చి వేయడం, స్త్రీ ల పై దాడులు చేస్తూ అవమానించారు. కేవలం ఆదాని అంబానీ కోసమే మోడీ పని చేస్తున్నారు. బిజెపి అభ్యర్థి ఒక భూ బకాసురుడు. బిజెపికి ఓటు వేస్తే ప్రజలు మరింత నష్ట పోతారు. ఈ సారి బీజేపీ గెలిస్తే దేశంలో ప్రజాస్వామ్యం ఉండదు, రాజ్యాంగం ఉండదు, ఎవరికీ హక్కులు ఉండవు. వరంగల్ ఒక గొప్ప చారిత్రక ప్రాధాన్యత గల ప్రదేశం. రాణి రుద్రమ పరాక్రమ చైతన్యం నుంచి సమ్మక్క – సారలమ్మ మీదుగా కొనసా ధిక్కార సంస్కృతి దొరలు, జమీందారుల తత్వాన్ని నిలదీసిన చిట్యాల ఐలమ్మ, దొడ్డి కొమురయ్యల వీరత్వంతో మీ ముందుకు వచ్చాను. హైదరాబాద్ తర్వాత పారిశ్రామికంగా అభివృద్ధి అయ్యే అవకాశాలు వరంగల్ కు ఎక్కువగా ఉన్నాయి. హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద పట్టణంగా ఉన్న వరంగల్ ను ఎడ్యుకేషనల్ హబ్‌గా, ఐటీ హబ్‌గా, ఇండస్ట్రియల్ బాబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా. ఒకవైపు, ఉత్తర దక్షిణ భారతాలను కలిపే రైల్వే లైన్ అదేవిధంగా, నీటి వనరులు సింగరేణి బొగ్గు గనులు, అడవులు కలిగిన ఏకైక జిల్లా అయిన వరంగల్‌ను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి. అయితే వచ్చే ఐదేళ్ల ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక రూపొందించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రజలందరి భాగస్వామ్యంతో పార్లమెంట్ నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాను. హైదరాబాద్, వరంగల్, భూపాలపల్లి నేషనల్ హైవే ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించి, సబ్సిడీలు ఇచ్చి పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రోత్సహించడానికి, నీరు బొగ్గు గనులు అందుబాటులో ఉన్నాయి కాబట్టి పారిశ్రామికీకరణకు వరంగల్ అనువైన ప్రాంతం. శ్రీరామ్ సాగర్ మొదటి రెండవ దశ, దేవాదుల ఎత్తిపోతల, కాకతీయుల.. 2లో..

# కేటీఆర్ కుట్రలు బట్టబయలు






Jai Bheem STRUGGLE FOR JUSTICE TV

- కేటీఆర్ అభద్రతభావం చూస్తుంటే జాలేస్తుంది.
- ప్రజల ప్రాణాల కన్నా కేటీఆర్ పరువు గొప్పదికాదు.
- అమరవీరుల త్యాగాల ఉసురు ఊరికే పోదు. వెంటాడి.... వెంటాడి వేధిస్తుంది జాగ్రత్త.
- ప్రజాధనాన్ని దోసుకున్నారు పత్రికలను బెదిరించడానికేనా.
- నమస్తే తెలంగాణకు యడ్స్ లెక్కలు త్వరలో బహిర్గతం కానున్నాయి.
- తెలంగాణ రాష్ట్రాన్ని నామరూపం లేకుండా చేశారు.
- డ్రగ్స్ కేసులో విచారణ నిలుపుదలకు కారకులు మీరుకారా.!
- జిహెచ్ఎంసి మంత్రిగా అక్రమ అనుమతులకు కారకులెవరో నీకు తెలియదా!
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా గత పాలనలోని రైతుబంధు లెక్కలను నీ నోటితో బయట పెట్టగలవా!
- బీఆర్ఎస్ నెరవేర్చని హామీలకు “ నీ” మీద ఏం చర్యలు తీసుకోవాలి.
- ప్రభుత్వాన్ని అడ్డంపెట్టుకొని ఎన్నో దాడులుచేయించావు అప్పుడే మరిచావా.!
- కేటీఆర్ లీగల్ నోటీసులపై తొలిసారి స్పందించిన బరిగెల శివ.

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసుడు బరిగెల శివ తాకిడికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జై భీమ్ సంస్థ యాజమాన్యానికి ఐదు పేజీల సారాంశంతో కూడిన లీగల్ నోటీసులను పీవీ జన్ని అసోసియేట్స్ అడ్వకేట్స్ లీగల్ కన్సల్టెంట్స్ పేరుమీద పంపించారు. జై భీమ్ టీవీ ఆధ్వర్యంలో ప్రచురితమవుతున్న లైవ్ వీడియోల ద్వారా కల్వకుంట్ల తారక రామారావు పరువు, ప్రతిష్టలకు అవమానం జరుగుతుందని తన లీగల్ నోటీసులో ప్రధానంగా పేర్కొంటూ సంస్థ యజమాన్యం బరిగెల శివను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నంచేశారు. నమస్తే తెలంగాణ టీ న్యూస్ పత్రిక టీవీ రంగంలో గడిచిన పది సంవత్సరాలు తెలంగాణ ప్రతిపక్ష నేతలపై కక్షపూరితంగా వ్యవహరించిన తీరుపట్ల కేటీఆర్ నోరు మెదపకపోవడానికి కారణమేంటన్నారు. టీ న్యూస్ నమస్తే తెలంగాణ పత్రికకు 10 సంవత్సరాలుగా ఆడ్స్ రూపంలో కట్టబెట్టిన సొమ్మును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలని కోరినారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మలచడంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షునిగా కేటీఆర్ బాధ్యుడు కాదాంటూ ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని గతంలో సీనియర్ పాత్రికేయులు తీన్మార్ మల్లన్నను చిత్రహింసలు పెట్టి భౌతిక దాడులు చేయించి క్యూ న్యూస్ కార్యాలయాలను ధ్వంసంచేయించి అక్రమ కేసులతో వంద రోజులు జైలుకు పంపించి నీచమైన రాజకీయాలు చేసింది నీవు కాదాని ప్రశ్నించారు. తొలి వెలుగు సీనియర్ జర్నలిస్ట్ రఘు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ప్రశ్నించినందుకు కిడ్నాప్ చేయించి



PV Janani & Associates
Advocates & Legal Consultants

**LEGAL NOTICE**

**‘WITHOUT PREJUDICE’**

Date: 16.04.2024

To,
Jai Bheem TV
Email ID: jaibheemtvindia@gmail.com
Ph No. 9866452123

Dear Sir/Ma’am,

**Sub**: Notice to take down defamatory and derogatory videos/content/articles published by you on various online media and social media platforms, pertaining to Sri Kalvakuntla Taraka Rama Rao and Bharat Rashtra Samithi (“**our client**”).

On behalf of our client – Sri Kalvakuntla Taraka Rama Rao, S/o Sri K Chandrashekar Rao, R/o H.No. 8-2-120/110/1/3, Nandinagar, Road No. 14, Banjara Hills, Hyderabad – 500034 (“**our client**”), and under the instructions of our client, we issue this legal notice as under:

1. Our client is an Indian politician and a Member of Telangana Legislative Assembly. He is a former Minister for Municipal Administration and Urban Development, Industries and Commerce, and Information Technology, Electronics and Communications of Telangana. He represents Sircilla assembly constituency in the Telangana Legislative Assembly, he is also the working president of the Bharat Rashtra Samithi.
2. Our client states that Bharat Rashtra Samithi (formerly known as Telangana Rashtra Samithi) (“**the Party**”) was founded in 2001 by Sri Kalvakuntla Chandrashekar Rao Garu. The party was primarily responsible for the statehood of Telangana. The BRS

P.V. JANANI & ASSOCIATES HYDERABAD

Page | 1

4th Floor | Kaizen Imperial Heights | Street No. 2 | Uma Nagar | Begumpet | Hyderabad - 16

జైల్లో వేయించావు. టీవీ9 రవి ప్రకాష్ ప్రముఖ జర్నలిస్టును చిత్రహింసలు పెట్టి కేసులపాలు చేశావు. చిలుక ప్రవీణ్ ను పావుగా వాడుకొని తీన్మార్ మల్లన్నను బండ బూతులు తిట్టించావు.. తెలంగాణ అమరవీరుల గోస ఊరికే పోదంటూ కేటీఆర్‌ను హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన డ్రగ్స్ కేసు విచారణను మధ్యస్థంగా నిలుపుదల చేసిన మోసగాడేవరని కేటీఆర్ ను ప్రశ్నించారు. నేరెళ్ల ప్రాంతంలో ఇసుక దందాను అడ్డుకున్న దళితులపై లారీ లెక్కించి 16 మందిని పొట్టన పెట్టుకున్న రాక్షసుడేవరని ప్రశ్నించారు. అదే కేసులో 20 మంది దళితులను పోలీస్ స్టేషన్లో పెట్టించి విచ్చలవిడిగా చిత్రహింసలు పెట్టించిన రాజకీయ నాయకునివి నాడు ఏమైంది నీ పరువంటూ హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా గత ప్రభుత్వ పాలనలో రైతుబంధు లెక్కలను ఆధారాలతో సహా పత్రిక సమక్షంగా బహిర్గతం చేయగల దమ్ముందాని సూటిగా అడిగారు. నిరుద్యోగుల ఉసురు పోసుకున్నది నీవు కాదాని ప్రశ్నించారు. టీఎస్పీఎస్సీ రంకు రూపంపై రాజ్యమేలి పేపర్ లీకేజీల తో నిరుద్యోగుల ఉద్యోగాలను తారుమారు చేసిన గొప్ప గనుడవు అట్టి రహస్య పత్రాలను పత్రిక సమావేశం ముందు ప్రవేశపెట్టినప్పుడు ఏమైంది నీ పరువంటూ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. గ్రూప్ వన్ ఉద్యోగాలలో దేశ స్థాయి మోసానికి తేరలేపిన వీరునివి నీవేగాంటూ సూటిగా అడిగారు. రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల్లో, పంపకాల్లో జరిగిన మోసాలకు కారుకులెవరో నీవే చెప్పాలన్నారు. గడిచిన 10 సంవత్సరాలు ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చకుండా తెలంగాణ ప్రజల్ని నయవంచనకు గురిచేసి మోసం చేసిన నీపై ఏం చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. జన్వాడ ఫామ్హౌస్.. 2లో..

## కేసీఆర్ కాన్వాయ్‌కు స్వల్ప ప్రమాదం

**సూర్యాపేట జిల్లా, జై భీమ్ న్యూస్ :**




బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో స్వల్ప ప్రమాదం చోటు చేసుకుంది. వేములపల్లి శివారులో కేసీఆర్ కాన్వాయ్‌లో పదికి పైగా వాహనాలు ఒకదానితో మరొకటి ఢీకొన్నాయి. అయితే ఎవరికీ ఏమీ కాకపోవడంతో కేసీఆర్ పర్యటన యథావిధిగా కొనసాగుతోంది. రైతుల కోసం, రాష్ట్రం కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 17 రోజులపాటు రాష్ట్రంలో పర్యటించి, 12 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో రోడ్‌షోలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తొలి రోజు ఆయన మిర్యాలగూడ, సూర్యాపేటలో రోడ్‌షోలో పాల్గొన్నారు. ఆయా నియోజకవర్గాల పరిధిలోని రైతులు, వివిధ వర్గాల ప్రజలతో మమేకం అయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి అత్యధిక సీట్లను గెలిపించడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, శ్రేణులకు మార్గనిర్దేశనం చేస్తున్నారు. ఈ క్రమంలో మిర్యాలగూడ సమీపంలోని వేములపల్లిలో కేసీఆర్ వెళ్తున్న కాన్వాయ్ ప్రమాదానికి గురైంది.

# రేవంత్ సవాల్‌కు హరీశ్ సై

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**





తెలంగాణ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన రుణమాఫీ హామీని ఆగస్టు 15 లోపు నెరవేరుస్తామని సీఎం రేవంత్ ఇటీవల మహబూబ్‌నగర్‌లో ప్రకటించారు. రుణమాఫీ సాధ్యం కాదని మాజీ మంత్రి హరీశ్‌రావు అంటున్నారని తెలిపారు. ఒకవేళ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే హరీశ్‌రావు తన పార్టీ గుర్తింపు రద్దు చేసుకుంటారా అని సవాల్ చేశారు. సీఎం సవాల్‌పై హరీశ్ రావు బుధవారం(ఏప్రిల్ 24న) స్పందించారు. రుణమాఫీ అంశంపై రేవంత్ విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు.

**ప్రమాణానికి పిలుపు**

రుణమాఫీతోపాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు ఆగస్టు 15 లోపు అమలు చేస్తామని సీఎం ప్రమాణం చేయాలని హరీశ్‌రావు సవాల్ చేశారు. ప్రమాణానికి తాను కూడా సిద్ధమని ప్రకటించారు. అసెంబ్లీ ముందు అమర వీరుల స్థూపం వద్ద ఇద్దరం శుక్రవారం ప్రమాణం చేద్దాం రావాలన్నారు. ఇద్దరం అక్కడే ప్రమాణం చేద్దామని తెలిపారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ హామీని పూర్తిగా అమలు చేస్తానని ప్రమాణం చేయాలని పేర్కొన్నారు. హామీని నిలబెట్టుకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా, మళ్లీ ఉప ఎన్నికల్లో పోటీ చేయనని తాను కూడా ప్రమాణం చేస్తానన్నారు. రుణ మాఫీ చేయకపోతే సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు.

**పదవి కంటే ప్రజలే ముఖ్యం**

తనకు పదవికన్నా, తెలంగాణ ప్రజల సంక్షేమమే ముఖ్యమన్నారు. ఆరు గ్యారంటీలను డిసెంబర్ 9న అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, ఆ మాట తప్పిందని గుర్తు చే శారు. హామీలు నెరవేర్చమంటే.. పార్టీని రద్దు చేసుకుంటారా అని తొండి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 120 గడిచిందని హామీలు ఎందుకు అమలు చేయడం లేదని మరోమారు.. 2లో..

## కవితను చట్టబద్ధంగా అరెస్టు చేశాం

**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్**



ఢిల్లీ లిక్కర్ ఈడీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ మొదలైంది. బుధవారం ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో విచారణ మొదలవగా.. ఈడీ తరపున న్యాయవాది వాదనలు వినిపిస్తున్నారు. ఈడీ కేసులో బెయిల్ ఇవ్వాలంటూ కవిత పిటిషన్ దాఖలు చేయగా.. గత రెండు రోజులుగా కోర్టులో విచారణ జరుగుతోంది. నిన్నటి (మంగళవారం) విచారణలో కవిత తరపున న్యాయవాది నితేష్ రానా... ఈడీ తరపున లాయర్ జోయబ్ హుస్సేన్ వినిపించారు. సెక్షన్ 19 కింద కవితను చట్టబద్ధంగా అరెస్టు చేశామని.. అక్రమంగా అరెస్టు చేశారనే దానిలో పసలేదని పేర్కొంది. “ఈ కేసులో క్విడ్ ప్రోకో జరిగింది. 581 కోట్ల రూపాయలు హోల్ సేల్ వ్యాపారులు సంపాదించారు. అయిదు నుంచి 12 శాతానికి కమీషన్ పెంచారు. దానివల్ల ప్రభుత్వానికి, ప్రజలకి నష్టం జరిగింది. ఈ పాలసీలో ఇండో స్పిరిట్‌కు 2లో..

# కేటీఆర్ కుట్రలు బట్టబయలు

మొదటిపేజీ తరువాయి

నిర్మాణమెక్కడని అడిగారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ సూత్రధారుడేవరన్నారు. ఫోన్ టాపింగ్ వ్యవహారానికి శ్రీకారం చుట్టిన మాయగాడేవరో త్వరలో బట్టబయలు కాబోతుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అధికారాన్ని అడ్డంపెట్టుకొని వ్యాపారానికి మించిన ఆస్తులు కూడబెట్టుకున్న కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ ప్రజలను మోసగించినట్లుగా బహుజన వారసుల పత్రికలపై కక్షగట్టి పరువు అనే పేరుమీద మానసిక వేదనలకు గురిచేస్తే సహించేది లేదంటూ హెచ్చరించారు. సోషల్ మీడియాలో కేటీఆర్ పై వస్తున్న వికృత పోస్టులపై ఎందుకు స్పందించడం లేదంటూ సూటిగా అడిగారు. ప్రశ్నిస్తేనే లీగల్ నోటీసులు పంపిస్తే తెలంగాణ రాష్ట్రాన్ని కాళేశ్వరం ప్రాజెక్టు రూపంలో దోచుకున్న మీపై ఎన్ని లీగల్ నోటీసులు పంపించాలని ఎద్దేవచేశారు. రానున్న కాలంలో తెలంగాణ ప్రజలు ఊహించని గుణపాఠం నేర్పబోతున్నారని దానికి సంసిద్ధంగా ఉండాలంటూ హితవుపలికారు. బెదిరిస్తే భయపడడానికి సామాన్య జర్నలిస్టులం కాదు అంబేద్కర్ వారసులమంటూ తెలంగాణ రాష్ట్రం కోసం కేటీఆర్ కుట్రలో భాగంగా జైలుకు వెళ్లడానికైనా సిద్ధమేనంటూ కేటీఆర్ లీగల్ నోటీసులపై జై భీమ్ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు బరిగెల శివ ప్రత్యక్ష హెచ్చరికలు జారీచేశారు.

# రేవంత్ సవాల్‌కు హరీశ్ సై

మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించారు. మహా లక్ష్మి పథకంలో మహిళలకు రూ. 2500, రైతులకు పెట్టుబడి సాయం రూ. 15 వేలు, పంటకు రూ. 500 బోనస్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

### వేడెక్కిన తెలంగాణ రాజకీయం

ఇప్పటికే తెలంగాణలో సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్ అన్నట్లుగా కాంగ్రె స్, బీఆర్ఎస్ మధ్య యుద్ధం సాగుతోం ది. ఈ క్రమంలో వీరి మధ్యలోకి తాజా గా హరీశ్‌రావు వచ్చారు. రేవంత్ విసి రిన సవాల్‌నే స్వీకరించి ఒక్కసారిగా రాజకీయాన్ని మరింత వెడెక్కించారు. మరి హరీశ్‌రావు పిలుపుపై సీఎం రేవంత్ ఎలా స్పందిస్తారు అన్న ఆసక్తి నెలకొంది.

# బిజెపి అభ్యర్థి భూ బకాసురుడు

మొదటిపేజీ తరువాయి

కాలం నాటి గొలుసుకట్టు చెరువుల వలన వరంగల్ పార్లమెంట్ పరిధిలో ప్రతి గ్రామం, ప్రతి ఎకరానికి సాగునీటిని అందించేందుకు కృషి చేస్తాను. దేవాదుల మూడోదశ వేగంగా కాల్వ మరమ్మతులు చేపించి రైతుల భాగస్వామ్యంలో ప్రతి ఎకరానికి తాగునీరు అందించేందుకు కృషి చేస్తా. కాజీపేట జంక్షన్ డివిజన్‌గా అభివృద్ధి చేయడానికి అన్ని అవకాశాలు ఉన్నాయి. విభజన చట్టంలో పొందుపరిచిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం ముమ్మర ప్రయత్నం చేస్తాను. మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రయత్నిస్తా. మెగా లెదర్ పార్క్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా. పట్టణ సమగ్ర అభివృద్ధిపై అండర్ డ్రైనేజీ మరియు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రయత్నిస్తా, 24 గంటల విద్యుత్, నీటి సరఫరా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపడతాను. జిల్లాలో విద్య, వైద్యం సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టి బలహీన వర్గాలకు అండగా నిలుస్తా. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాను. ఈ జిల్లా ఆడబిడ్డగా మీ ఆడపడుచు గా నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుకు వేసి నన్ను ఎంపీగా గెలిపించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండ సురేఖ, సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కెఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, ఎంపీ పసునూరి దయాకర్, ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరి, ప్రొఫెసర్ కోదండరాం, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఓబీసీ కాంగ్రెస్ నేత కత్తి వెంకట్ స్వామి, దొమ్మటి సాంబయ్య ఇతర ప్రజా ప్రతినిధులు, పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 4 జిల్లాల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కవితను చట్టబద్ధంగా అరెస్టు చేశాం

మొదటిపేజీ తరువాయి

మేజర్ షేర్ దక్కింది. దీని ద్వారా ఈ అక్రమాలకు పాల్పడ్డారు. పాత పాలసీని పక్కన పెట్టి అక్రమ సంపాదన కోసం కొత్త పాలసీ తెచ్చారు. విజయ్ నాయర్, మనీష్ సిసోడియా ద్వారా బుచ్చిబాబు, అరుణ్ పిళ్లై కథ నడిపారు. విజయ్ నాయర్ మద్యం వ్యాపారులతో సమావేశాలు ఏర్పాటు చేశారు . అసాధారణ లాభాలు గడించారు. బలవంతంగా మహదేవ్ డిస్ట్రిబ్యూటర్ నుంచి పక్కకు తప్పించారు" ఈడీ వాదనలు వినిపిస్తోంది. ప్రస్తుతం వాదనలు కొనసాగుతున్నాయి. లిక్కర్ వ్యాపారంలో భాగస్వామ్యం కోసం మొదట కేజ్రీవాల్‌ను మాగుంట శ్రీనివాసులు రెడ్డి కలిశారని ఈడీ న్యాయవాది తెలిపారు. సౌత్ నుంచి కొందరు వ్యాపారం చేయడానికి ముందుకొచ్చారు కవితను కలవమని మాగుంట శ్రీనివాసులు రెడ్డికి కేజ్రీవాల్ చెప్పారన్నారు. హైదరాబాద్‌లో కవితను శ్రీనివాసులు రెడ్డి కలిసినప్పుడు కేజ్రీవాల్ రూ. 100 కోట్లు అడిగారని రూ. 50 కోట్లు సమకూర్చాలని శ్రీనివాసులు రెడ్డిని కవిత అడిగారు. అనంతరం అభిషేక్ బోయినపల్లి, బుచ్చిబాబుకు రాఘవ రూ. 25 కోట్లు ఇచ్చారన్నారు. బుచ్చిబాబు చాట్స్‌ను వాదనలు సందర్భంగా కోర్టులో ఈడీ న్యాయవాది ప్రస్తావించారు.

# పాతబస్తీలో గెలుపు సాధ్యమేనా?

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో అన్ని లోక్‌సభ నియోజక వర్గాల కంటే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది మాత్రం హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గమే. ఎందుకంటే ఇందుకు ప్రత్యేక కారణాలున్నాయి. ఒకరు ముస్లిం పార్టీకి చెందిన ఎంఐఎం అధినేత అసదు ద్దీన్ ఒవైసీ పోటీ చేస్తుండగా, ఆయనపై రూపంలోనూ, భాష్యంలోనూ హిందుత్వాన్ని కనపరుస్తున్న కొంపెల్ల మాధవీలత బీజేపీ నుంచి బరిలోకి దిగుతుంది. కొంపెల్ల మాధవీలత ఎంపికే అనూహ్యంగా జరిగిం ది. ఎందుకంటే ఆమె బీజేపీలో ఉన్నట్లు ఎప్పుడూ కనిపించలేదు. పార్టీ కార్యక్రమా లలో కూడా ఆమె ఎక్కడా కనపడలేదు. అసలు పార్టీ సభ్యత్వం ఉందో కూడా తెలీని పరిస్థితుల్లో కొంపెల్ల మాధవీలతను బీజేపీ తమ పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేసింది.

### ఎంపికలో మాత్రం

కొంపెల్ల మాధవీలత ఎంపిక ఆషామాషీగా జరగలేదు. ఆమె హైదరాబాద్ లో పేరెన్నికగన్న విరంచి ఆసుపత్రి అధినేత సతీమణి. డబ్బుకు కొదవలేదు. మంచి మాటకారి. మొన్నటి వరకూ కొంపెల్ల మాధవీలత అంటే ఎవరికీ తెలియదు. కానీ కొన్ని నెలల నుంచి సోషల్ మీడియాలో ఆమె వీడియోలు వైరల్ అవుతున్నాయి. హిందుత్వ గురించి ఆమె చెప్పే విధానం అందరినీ ఆకట్టుకుంటుంది. పక్కా హిందుత్వ వాదిగా ఆమె స్క్రీన్ పై కనపడుతుండటం కూడా కొంత కలసి వచ్చిందనే అంటున్నారు. అందుకే మరో విషయాన్ని ఆలోచించకుండా బీజేపీ కేంద్ర నాయకత్వం కొంపెల్ల మాధవీలత ను హైదరాబాద్ బీజేపీ అభ్యర్థిగా ఎంపిక చేసిందన్న కామెంట్స్ కూడా పార్టీలోనే వినపడుతున్నాయి.

### అసద్‌ను ఎదుర్కొనడం

నిజానికి అసదుద్దీన్ ఒవైసీని పాతబస్తీలో ఎదుర్కొనడం అంత ఆషామాషీ కాదు. 1984 నుంచి 2004 మధ్య ఎంఐఎం అధినేత సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ ఆరు సార్లు ఎంపీగా అక్కడ గెలిచారు. ఆ తర్వాత 2004 నుంచి నాలుగు ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీ ఇక్కడ జెండా పాతేశారు. పాతబస్తీలో గెలుపు అంటే అంత సులువు కాదు. ఇప్పటికే పాతబస్తీలో అనేక దొంగ ఓట్లను తొలగించడంలో కొంత వరకూ సక్సెస్ అయ్యారని బీజేపీ వర్గాలు ఒకింత సంతోషంగా ఉన్నాయి. దొంగ ఓట్ల తోనే ఎప్పుడూ గెలుస్తారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. కానీ అసద్ భాయ్ ను ఓడించడం అంటే మాటలు కాదు. కానీ కొంపెల్ల మాధవీలత కు తొలి జాబితాలోనే సీటు దక్కడం చర్చనీయాంశంగా మారింది. మాధవీలత పుట్టింది పాతబస్తీలోనైనా ఆమె



గెలవగల సత్తా ఉందా? అన్నదే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

### బయట ప్రపంచానికి

వేషధారణ చూసి ఆమెను తక్కువగా కూడా అంచనా వేయలేం. ఆమె నిజాం కళాశాలలో డిగ్రీ చదివారు. కోటిలోని ఉమెన్స్ కాలేజీలో పొలిటికల్ సైన్స్ లో పీజీ చేశారు. భరత నాట్య కళాకారిణిగా కూడా గుర్తింపు ఉంది. పాత బస్తీలో అనేక సేవా కార్యక్రమాలను గత కొద్ది రోజులుగా నిర్వహిస్తూ వెళుతున్నారు. అదే ఆమెకు కలసి వచ్చిందంటున్నారు. సోషల్ మీడియాలో వ్యూస్ వచ్చాయని ఓట్లు పడతాయా? అంటే ఆ ప్రశ్నకు సమాధానం మాత్రం దొరకదు. కానీ కొంపెల్ల మాధవీలత మాత్రం తాను పోటీలో ఉన్నానని మాత్రం బాహ్య ప్రపంచానికి చెబుతున్నారు. అసద్ ను నిజంగా ఓడించగలిగితే మాధవీ లత రికార్డుకు ఎక్కుతారు. అంతేకాదు దేశంలోనే జెయింట్ కిల్లర్ గా నిలుస్తారనడంలో సందేహం లేదు. కానీ అది సాధ్యం కావడానికి మాత్రం అవకాశాలు చాలా స్వల్పంగా ఉన్నాయంటున్నారు విశ్లేషకులు. మరి కొంపెల్ల మాధవీలత ఏ మేరకు ఓట్లు సాధిస్తారన్నది చూడాల్సి ఉంది.

# మహిళాభూమిలో.. మాఫియా పాగా


- దౌర్జన్యపు కబ్జాకు సహకరిస్తున్నదేవరు.
- గుంపు బ్యాచిగాచేరి వీరంగం చేస్తున్నారు.
- సీసీ కెమెరాల నిఘాలో చూడముచ్చటైన కబ్జా.
- ఐజి ఏవి రంగనాథ్ విచారించి న్యాయం చేసిన మహిళాభూమిని మింగేస్తున్నారు.
- ఇరువర్గాల ఆధారాలు పత్రికా ముఖంగా బహిర్గతంకావాలి.
- భూమోకాడ కబ్జా కాడా బడే కబ్జాతో మహిళను బాధపెడుతున్నారు.
- న్యాయానికి మారుపేరుగాంచిన పోలీసు అధికారి ఇలాకాలో అన్యాయపు కబ్జా.

**హనుమకొండ, జై భీమ్ న్యూస్:**

వరంగల్ మహానగరం కబ్జాలకు పెట్టింది పేరుగా మారుమోగిపోతుంది. భూములో కాడ కబ్జాలు మరోకాడ.. చూడడానికే చిత్ర విచిత్రంగావుంది. ఇట్టి కబ్జా భూమిలో గత ఐపీఎస్ అధికారి ప్రస్తుత ఐజి ఏవి రంగ నాథ్ తన పోలీస్ అధికార సిబ్బందిచే విచారణ జరిపించి మహిళా భూమికి రక్షణ కల్పిస్తే నేడు అదే భూమిలో సీసీ కెమెరాల నిఘా మధ్యలో చూడముచ్చటైన కబ్జా జరుగుతుండడం కొసమెరుపు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి భూకబ్జాలపై కఠినంగా వ్యవహరిస్తూ సామాన్యులకు రక్షణ కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీచేస్తే భూకబ్జాదారులు వాటిని పట్టించుకోకుండా రాజకీయ నాయకుల పలుకుబడితో విచ్చలవిడి భూకబ్జాలకు తేరలేపున్నారు. వివరాల్లోనికి వెళితే హన్మకొండ వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో సర్వేనెంబర్ 830/బి లోగల భూమిలో భూమాఫియాకు మహిళకు ఇరువర్గాల మధ్య భూవివాదం సంతరించుకుంది. అట్టి అంశం పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి చేరడంతో ఇరువర్గాలను మందలించి విచారణ కొనసాగిస్తున్నారు. విచారణ కొనసాగుతున్న సమయంలో మోకామీదకు ఎవరు వెళ్లకూడదని పోలీస్ అధికారులు కఠినమైన ఆంక్షలు విధించినప్పటికీ విచారణ జరుగుతుండగానే పోలీసు అధికారుల మాటలు పట్టించుకోకుండా భూమాఫియా బ్యాచ్ దౌర్జన్యం కబ్జాను కొనసాగిస్తూ కరుడుగట్టిన భూకబ్జాకు తెరాలేపారు. ఇరువర్గాల భూపత్రాలు, షెడ్యూల్డ్ ప్రాపర్టీ ఆధారంగా లింక్ డాక్యుమెంట్లతో పలుప్లాట్ల మ్యాపుల ఆధారంగా పత్రికా సమావేశపు సమూహంగా బహిర్గతంచేసి నిజమైన భూహక్కుదారులకు న్యాయం జరిగేలా చొరవచూపాలని స్థానిక ఎమ్మెల్యే మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కాలనీవాసులు వేడుకుంటున్నారు.







మహానగరంలో మాయదారికబ్జాలు అతి త్వరలో

# ఓటర్ స్లిప్పులను ఓటర్లకు బిఎల్ఓలు అందజేయాలి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్:**

మే 13వ తేదీన జరగనున్న లోక్ సభ ఎన్నికలలో ఓటు వేసేందుకు ఉపయోగపడే ఓటరు సమాచార స్లిప్పుల(వీఐఎస్)ను బూత్ స్థాయి అధికారులు(బీఎల్వో) సంబంధిత పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు అందజేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ వెంకట్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బీఎల్వోలకు ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్లు ఎన్నికల్లో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రం, ఇతర సమాచారం ఉండే ఓటరు సమాచార స్లిప్పులు దోహద పడతాయన్నారు. ఓటరు సమాచార స్లిప్పులను ఈ నెల 25వ తేదీ నుండి మే 8వరకు ప్రతి ఓటరు కు అందజేయాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పులను సంబంధిత వ్యక్తులకు, కుటుంబ




సభ్యులకు అందించి సంతకాలు తీసుకోవాలన్నారు. వేరే ఎవరికీ కూడా ఏకమొత్తంగా అందించకూడదన్నారు. ఎన్నికలలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు బీఎల్వో లు కృషి చేయాలన్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచడంలో బిఎల్వోల పాత్ర కీలకమన్నారు. సెక్టార్ అధికారులు కూడా సంబంధిత పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ పూర్తిస్థాయిలో జరిగే విధంగా కృషి చేయాలన్నారు. గతంలో కంటే ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా బిఎల్వోలు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని బిఎల్వోలకు ఓటరు సమాచార స్లిప్పులను అందజేశారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఏఆర్వో, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, హనుమకొండ కాజీపేట తహసిల్దార్లు విజయ్ కుమార్, బావ్ సింగ్, ఇతర అధికారులతో పాటు బిఎల్వోలు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఓటమి భయంతోనే బీజేపీ నేతలు నీచమైన ప్రకటనలు చేస్తున్నారు

**మైసూరు, జై భీమ్ న్యూస్ :**
ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో గెలవడం కష్టమనే భయం బీజేపీ నేతల్లో ఇప్పటికే మొదలైంది. అందుకే బీజేపీ నేతలు మత విద్వేషాలు రెచ్చగొట్టి, మహిళలపై అకృత్యాలు, భయాందోళనలకు గురిచేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా అతనికి అవసరమైన ఇన్సులిన్ మరియు మందులు సరైన సమయంలో ఇవ్వడం లేదని అతని ప్రాణాలకు హాని కలిగించడానికి కుట్ర పన్నారు అని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ముఖ్యమంత్రి చంద్రు అన్నారు. మైసూరు-కొడగు లోక్‌సభ నియోజకవర్గం ' ఇండియా' కూటమి అభ్యర్థి ఎం. లక్ష్మణ్‌కు ప్రచారం చేసిన ఆయన, ? 18,000 కోట్ల రూపాయలు విడుదల చేయాలని కోరుతూ సెప్టెంబర్‌లో సిఎం సిద్ధరామయ్య, రెవెన్యూ మంత్రి కృష్ణబైరగౌడ కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. కరువు సాయం కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని విస్మరించిందని, సుప్రీంకోర్టు మందలించడంతో ఆ సొమ్మును విడుదల చేసేందుకు అంగీకరించరు. మంత్రి నిర్మలా సీతారామన్ ఇంతకాలం అబద్ధాలు చెబుతున్నారని, రాష్ట్రానికి మొత్తం నిధులు విడుదల చేశామని, సుప్రీంకోర్టు మందలించిన తర్వాత డబ్బులు విడుదల చేస్తామన్నారు. ఎలక్టోరల్ బాండ్లు అతిపెద్ద కుంభకోణమని ఆమె భర్త చెప్పారు. స్విస్ బ్యాంకు నుంచి డబ్బులు తెచ్చి అందరికీ ఇస్తానని ఇస్తానని చెప్పి ఇచ్చారా? కరువు వచ్చినా డబ్బులు విడుదల చేయలేదని, ఎన్నికల బాండ్ పేరుతో ఇడి అధికారులను బెదిరించి వసూలు చేశారని ముఖ్యమంత్రి చంద్రు అన్నారు. ప్రైవేట్ వ్యక్తుల ప్రయోజనాల కోసం 50-60 ఏళ్లుగా ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తున్నారు. నోట్ల రద్దు విషయంలో నాకు 50 రోజులు సమయం ఇవ్వండి,






అవినీతిని తగ్గించండి, నల్లధనాన్ని అరికట్టండి అన్నారు కానీ అలా జరగలేదు. ఉత్తరప్రదేశ్‌లో 40,000 కానిస్టేబుల్ పోస్టులకు 47 లక్షల దరఖాస్తులు వచ్చాయని, ఎవరికి ఉద్యోగాలు ఇచ్చారని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేశారని, దేశ అప్పులను మూడింతలు చేశారని, అదానీ, అంబానీల సంపదను పెంచారన్నారు. చెప్పిన పనులేవీ ఈ ప్రభుత్వం చేయలేదన్నారు. నరేంద్ర మోడీ, అమిత్ షా ఇప్ప టికే ఓటమిని చవిచూస్తున్నారు. భాజపా అబద్ధాలు ప్రజలకు తెలుసునని అందుకే మతతత్వం, మహిళలను కించపరిచే ప్రకటనలు చేస్తున్నారు. మాంగల్యం గురించి చెబుతూనే అమ్మాయిలు దారితప్పిపోతారని మరొకరు అంటున్నారు మైసూర్ మహారాజా యదువీర్ వాడేవార్‌పై మాకు ఎలాంటి పగ లేదు, ఆయన రాజనీతిజ్ఞుడిగా రాజకీయాల్లోకి రాకూడదు. తనను రాజకీయాల్లోకి బీజేపీ నెట్టేసిందని, తనకు ముందు నుంచి ఎంతో గౌరవం ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్, మాజీ ఎంపీపీ తేజస్విని రమేష్, ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు రంగయ్యతోపాటు నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్:**
పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటినీ, బ్యాలెట్ పేపర్ ముద్రణ, హోం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించి ఏప్రిల్ 26 నాటికి ఓటరు తుది జాబితా రూపొందించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో క్యూలైన్ల వద్ద ప్రత్యేక వసతులు కల్పించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈవీఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమిషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫారం 12డీ కింద ఇంటి వద్ద







ఓటు హక్కువినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకున్న వారు, అత్యవసర విధుల నిర్వహణ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. ఇంటి వద్ద నుంచి దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల ఓట్ల స్వీకరణకు అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేయాలని, పక్కా షెడ్యూల్ రూపొందించాలని పేర్కొన్నారు. ఇంటి వద్ద ఓటింగ్ కోసం

దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదుకు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్ధం చేయాలని అన్నారు. మే 13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు

ఏర్పాటు చేయాలని తెలిపారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని సూచించారు.పోలింగ్ ప్రక్రియలో ఈవీఎం యంత్రాలు సక్రమంగా పనిచేయకపోతే వెంటనే రిజర్వ్ ఈవిఎం యంత్రాలను సెక్టార్ అధికారులు మార్చే విధంగా సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ ముగిసిన తర్వాత ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి అవసరమైన నివేదికలు పకడ్బందీగా నమోదుచేసి అందించేలా జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నారు. , పోలింగ్ శాతంపై 3 గంటలకు, 5 గంటలకు అందించే నివేదికలు పక్కాగా ఉండాలని, అధికారులు నిర్లక్ష్యంగా ఉండకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ లను పోలింగ్ పూర్తయిన అనంతరం అభ్యర్థుల ముందు క్లోజ్ చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం పోలింగ్ కు ఈవీఎంలను సిద్ధం చేసి ఉంచాలని పేర్కొన్నారు. నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎలాంటి లోటు పాటు లేకుండా చూసుకోవాలని తెలిపారు.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా,వెంకట్ రెడ్డి ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్ఓ వైవి గణేష్, హనుమకొండ పరకాల ఆర్డీవోలు వెంకటేష్, నారాయణ, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# బాధిత మహిళలకు భరోసా కరువు !

**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్ :**
హింసకు గురైన మహిళలకు బాసటగా నిలిచేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల క్రితం ఏర్పాటు చేసిన వన్ స్టాప్ కేంద్రాలు (ఒఎస్‌సి)లు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోతున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేయాలని భావించిన ఒఎస్‌సిలలో 82 శాతమే కార్యరూపం దాల్చాయి. పనిచేస్తున్న కేంద్రాలు కూడా నిధుల కొరతతో కునారిల్లుతున్నాయి.ఈ కేంద్రాలలో బాధితులకు తాత్కాలికంగా ఆశ్రయం కల్పించడంతోపాటు వారికి అవసరమైన కౌన్సిలింగ్, ఉచిత వైద్యం, న్యాయపరమైన సహాయం అందించాల్సి ఉంటుంది. ఈ కేంద్రాలు మహిళల జీవితాలలో సానుకూల మార్పులు తీసుకొస్తాయని ప్రధాని నరేంద్ర మోడీ అప్పట్లో గొప్పగా చెప్పారు. ఈ కేంద్రాలకు కావాల్సిన నిధులు మాత్రం అందజేయడం లేదు. సిబ్బందికి శిక్షణ కూడా అరకొరగానే ఇచ్చారు. ఒఎస్‌సిల సాయం కోరిన బాధితుల పట్ల సున్నితంగా వ్యవహరిం చాల్సిన సిబ్బంది, వారిని మరింత అవమానించేలా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాలలో ఒఎస్‌సిల ఏర్పాటులో తీవ్రమైన జాప్యం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో 26 కేంద్రాలు మంజూరు కాగా, 13 మాత్రమే ఏర్పడ్డాయి. నిధుల కొరతే దీనికి కారణం. కర్ణాటకలో 40 కేంద్రాలు ప్రారంభం కావాల్సి ఉండగా, 32 పనిచేస్తున్నాయి. నిధుల కొరత కారణంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో పలు సమస్యలు ఎదురవుతున్నాయి. బాధితులను కాపాడేందుకు సిబ్బందికి అవసరమైన వాహనాలు కూడా సమకూర్చలేదు. బాధిత మహిళలు ఫోన్ చేస్తే వారి వద్దకు వెళ్లడానికి వాహనాలను అద్దెకు తీసుకోవాల్సి వస్తోందని, దీనివల్ల జాప్యం జరుగుతోందని సిబ్బంది తెలిపారు. కొందరు సిబ్బంది అయితే ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకుంటున్నారు. వారికి ట్రావెల్ అలవెన్సును కూడా సరిగా ఇవ్వడం లేదు. 'లైంగిక నేరాల నుంచి బాలికలు, మహిళలకు రక్షణ కల్పించేందుకు బాధితులను ముందుగా ఆస్పత్రికి తీసుకుపోవాలి. ఆ తర్వాత శిశు మహిళా కమిటీ వద్దకు, న్యాయస్థానాలకు తీసుకెళ్లాలి. ప్రభుత్వమేమో మాకు డబ్బు ఇవ్వకుండా ఈ పనులన్నీ చేయాలని పురమాయిస్తోంది' అని సిబ్బంది వాపోయారు.

## కరువు సహాయక నిధులపై నిర్లక్ష్యం



**యశ్వంత్‌పురా, జై భీమ్ న్యూస్ :**
కేంద్రం ఇచ్చిన కరువు సహాయక నిధులపై సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సహా పలువురు కాంగ్రెస్ నేతలు బెంగళూరులో మంగళవారం నిరసన తెలిపారు. కేంద్రం సవతి తల్లిలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా సీఎం సిద్ధ రామయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ తరఫున కేంద్రం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపామన్నారు. నరేంద్ర మోదీ, అమిత్ షా, కర్ణాటక రైతులను ద్వేషిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో 223 తాలూకాల్లో కరువు తాండవిస్తోందన్నారు. సెప్టెంబర్ 22న కేంద్ర ప్రభుత్వానికి మెమోరాండం ఇచ్చామని.. ఆ తర్వాత కేంద్ర బృందం రాష్ట్రానికి వచ్చి పరిశీలించి వెళ్లిందన్నారు. కానీ అమిత్‌షా చెన్నపట్నం వచ్చి ప్రభుత్వం ఆలస్యంగా మెమోరాండం ఇచ్చిందని చెప్పారని మండిపడ్డారు. కరువుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. ఇప్పటి వరకు రైతులకు రూ.650 కోట్లు పంపిణీ చేశామన్నారు. నిర్మలా సీతారామన్, నరేంద్ర మోడీ కారణంగా కర్ణాటకకు ఊరట లభించలేదన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా మాట్లాడుతూ కర్ణాటకకు తీరని అన్యాయం జరుగుతోందని అన్నారు. బీజేపీ ప్రతీకార రాజకీయాలు తెరపైకి వస్తున్నాయన్నారు. రూ.18,172 కోట్లు ఇవ్వకుండా కర్ణాటక గడ్డపై అడుగుపెట్టే హక్కు బీజేపీ నేతలకు లేదన్నారు.

## రక్షణ వ్యయంలో భారత్‌ది నాలుగోస్థానం

**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్ :**
ప్రపంచంలో రక్షణ వ్యయం అత్యధికంగా ఉన్న దేశాల జాబితాలో భారత్ నాలుగో స్థానంలో నిలిచింది. 2023లో మన దేశం ఈ రంగంపై 8,360 కోట్ల డాలర్లు ఖర్చు చేసింది.91,600 కోట్ల డాలర్ల వ్యయంతో అమెరికా ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉండగా, రెండో స్థానంలో చైనా, మూడో స్థానంలో రష్యా నిలిచాయి. స్టాక్‌హోం అంతర్జాతీయ శాంతి పరిశోధక కేంద్రం (సిప్రి) తాజాగా ఈ మేరకు నివేదిక విడుదల చేసింది. నిరుడు ప్రపంచవ్యాప్తంగా రక్షణ వ్యయం 2,44,300 కోట్ల డాలర్లుగా ఉందని అందులో తెలిపింది. 2022తో పోలిస్తే ఆ మొత్తం 6.8% అధికమని పేర్కొంది. 2009 తర్వాత ఒక ఏడాదిలో రక్షణ వ్యయం ఇంత ఎక్కువ శాతం పెరగడం ఇదే తొలిసారి. వరుసగా తొమ్మిదో ఏడాది ఈ వ్యయంలో పెరుగుదల నమోదైంది. సిప్రి నివేదిక ప్రకారం- భారత రక్షణ వ్యయం 2022తో పోలిస్తే 2023లో 4.2% పెరిగింది. 2014తో పోలిస్తే అది 44% అధికం కావడం గమనార్హం. సిబ్బంది, నిర్వహణ వ్యయాల పెరుగుదలే భారత రక్షణ వ్యయం అధికమవుతుండటానికి ప్రధాన కారణం. 2023 నాటి మొత్తం మిలిటరీ బడ్జెట్‌లో వాటిదే మూడొంతులకు పైగా వాటా. చైనా, పాకిస్థాన్‌లతో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో.. సాయుధ బలగాల సమర సన్నద్ధతను బలోపేతం చేసుకునేందుకు భారత్ ప్రాధాన్యమిస్తోంది. మిలిటరీ వ్యయంలో దాదాపు 22% బడ్జెట్‌ను రక్షణ రంగ కొనుగోళ్ల కోసం కేటాయిస్తోంది. అందులో 75% వాటా దేశీయ కొనుగోళ్లకే వెళ్తుండటం ఆత్మనిర్భరత సాధన దిశగా భారత్ వేస్తున్న అడుగులకు అద్దం పడుతోంది.

## వైసీపీ అధికారంలోకి రాబోతుంది

**తాడేపల్లి, జై భీమ్ న్యూస్ :**
ఏపిలో వైసీపీ అధికారంలోకి రాబోతుందని వైఎస్‌ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి అన్నారు. తాడేపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ, జనసేన, బీజేపీపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2014లో ఇదే కూటమి జతకట్టిందని గుర్తు చేశారు. కాపు సామాజిక వర్గం ఓట్లను గంపగుత్తగా చంద్రబాబుకు వేయించాలని పవన్ కళ్యాణ్ విశ్వప్రయత్నం చేస్తున్నారన్నారు. చంద్రబాబు కోసమే పవన్ తాపత్రయపడుతున్నారని చురకలంటించారు. జనసేనకు ఇచ్చింది 21 సీట్లే అని గుర్తు చేశారు. జనసేన, బీజేపీ కూటమిలో అందరూ చంద్రబాబు మనుషులే అని విమర్శించారు. ఎదుటి వారిపై నిందలు వేయడం చంద్రబాబుకు అలవాటన్నారు. చంద్రబాబు డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. 2014లో ఇదే కూటమిపేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. చంద్రబాబు, పవన్ లకు వైఎస్‌ఆర్సీపీ విజయం ఖాయం అని తెలిసి ఫ్రస్టేషన్ మొదలైందని సెటైర్లు వేశారు. రాజకీయాల్లో విమర్శలు ఎన్నైనా చేయవచ్చని.. అయితే వాటికి ఆధారాలు చూపించాలన్నారు. రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిందెవరని నిలదీశారు. అప్పుడు చంద్రబాబు ప్రజలను నమ్మించి ఎలా మోసం చేశారో ప్రజలందరికీ తెలుసన్నారు. 2024లో వైఎస్‌ఆర్సీపీ అధికారంలోకి రాబోతుందని వారికి కోపం అన్నారు.

# ప్రజా జీవితాన్ని బానిసలుగా చేస్తున్న మేనిఫెస్టోలు

- మేనిఫెస్టోలు, సంకల్ప పత్రాలకు చట్టబద్ధత లేకపోతే ప్రయోజనం ఏమిటి?
- వ్యక్తి పూజ ఆధారిత మేనిఫెస్టోలకు కాలం చెల్లింది

**జై భీమ్ న్యూస్ డెస్క్:**

రాజకీయ పార్టీలు ఏవైనా వస్తువు లకు ఇచ్చే గ్యారెంటీ పదాన్ని ఎన్నికల హామీల సందర్భంగా వినియోగించి ప్రజా జీవితాన్ని ఛిద్రం చేస్తూ బానిసలుగా తయారు చేస్తున్న టువంటి మేనిఫెస్టోల విధానాన్ని ఇప్పటికైనా ప్రజలు తిరస్కరించాలి. అదే సందర్భంలో న్యాయవ్యవస్థ కూడా పరిశీలన చేయాలని దేశ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. మరొక్క వైపు పార్టీలు ప్రకటిస్తున్నటువంటి సంకల్ప పత్రాలు లేదా మేనిఫెస్టోలకు చట్టబద్ధత లేదు తప్పనిసరిగా అమలు చేయాలని చట్టం లేదు కనుక తాత్కాలికంగా లబ్ధి పొంది ఎన్నికల తర్వాత విస్మరించడమే కాదు ప్రజలకు విద్రోహాన్ని తలపెడుతున్న ఈ మ్యానిఫెస్టోల విధానం పైన సుదీర్ఘమైన సమీక్ష చర్చ దేశవ్యాప్తంగా జరగాల్సిన అవసరం కూడా ఉన్నది. ఇక పార్టీ అధినేతగా ఉన్న వ్యక్తిని పూజించే పద్ధతిలో మేనిఫెస్టోలు తయారు చేయడం వ్యక్తి ఇమేజ్ పైన మాత్రమే ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలని చేసే ప్రయత్నం భవిష్యత్తులో చెల్లదు. ప్రజల డిమాండ్లు ఆకాంక్షలతో పాటు గత ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ మేరకు నిజం చేసినాయి?, ప్రజల జీవన ప్రమాణంలో వచ్చిన మార్పు ఏమిటి?, పేదరికం నిరుద్యోగము ఆకలి చావులు ఆత్మహత్యలు సామాజిక భద్రత వంటి అంశాలలో గతంలో సాధించిన పురోగతి ఏమిటి? అనే దాని పైన మాత్రమే ఆధారపడి ఓట్లు వేస్తారు . సరిగ్గా ఈనాడు దేశంలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పదేళ్ల బిజెపి ప్రభుత్వం ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోబోతున్నది అంటే అతిశయోక్తి కాదు.

**బిజెపి మేనిఫెస్టో కొన్ని పరిశీలన అంశాలు**

ఏప్రిల్ 14 ఆదివారం నాడు బిజెపి పార్టీ విడుదల చేసినటువంటి ఎన్నికల ప్రణాళికకు " బిజెపి సంకల్ప పత్ర మోదీకి గ్యారెంటీ" అని ప్రదాని పేరును తగిలించి ప్రకటించినటువంటి ఎజెండా అంశాలు ఏ మేరకు ప్రజా జీవితాన్ని ప్రభావితం చేస్తాయో ప్రతిఫలిస్తున్నాయో పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఒక అంచనా ప్రకారంగా 2014లో బిజెపి విడుదల చేసిన మేనిఫెస్టోలో ఆనాడు ప్రధానిగా ఆశిస్తున్న మోడీ పేరు కేవలం 3 మాత్రమే ప్రస్తావించినట్లు తెలుస్తుంటే ప్రస్తుతం మేనిఫెస్టోలో ప్రధాని మోడీ పేరు 65 సార్ల ప్రస్తావనకు వచ్చినట్లుగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల ప్రణాళికలోని ప్రజా అంశాలు, ప్రజల డిమాండ్ల కంటే నాయకత్వం వహిస్తున్నటువంటి ప్రధానమంత్రి పేరును ఎక్కువగా వాడుకోవడానికి పార్టీ ప్రయత్నించినట్లుగా తెలుస్తూ ఉంటేగతంలో ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలైనాయో తెలుసుకున్నప్పుడు మాత్రమే ప్రస్తుతం ఆ పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపడానికి ఆస్కారం ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో గత హామీలను ఒకసారి పరిశీలిస్తే 2019లో ఇచ్చిన హామీ ప్రకారంగా దేశంలోని రైతాంగానికి 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ కనీస మద్దతు ధర కోసం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గత రెండేళ్ల క్రితం ఇటీవల కాలంలో కూడా ఢిల్లీ పరిసరాల్లో కేంద్రంపై పోరాడి సుమారు 750 మంది ప్రాణాలు కోల్పోయినటువంటి దౌర్భాగ్య పరిస్థితులను అర్థం చేసుకుంటే ప్రధాన డిమాండ్ అయినటువంటి కనీసం మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరినప్పటికీ ప్రభుత్వం మౌనంగా ఉండడాన్నీ బట్టి రైతాంగం పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు . ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ కానీ, నల్లధనం రాబట్టి 15 లక్షలు ప్రతి ఖాతాలో వేస్తానని ఇచ్చిన హామీ కానీ నవ్వులాటగా మారిపోయిన విషయం మనందరికీ తెలిసిందే. ఇక 2024 మేనిఫెస్టోలో ఉన్న అంశాలను కనుక పరిశీలించదల్చుకున్నప్పుడు ప్రజల యొక్క ప్రధాన డిమాండ్ అయినటువంటి పేదరికం నిరుద్యోగం ఆకలి చావులు ఆత్మహత్యల నిర్మూలన వంటి కార్యక్రమాలు ఎక్కడా కనిపించడం లేదు. ఇక ప్రభుత్వ రంగ సంస్థలు ఇప్పటికే ప్రైవేటుపరమైన విషయం తెలిసిందే వాటి పునరుద్ధరణకు హామీ లేకపోగా ధరల పెరుగుదలను తగ్గించడం కానీ ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించే విషయంలో కానీ స్పష్టమైనటువంటి హామీ లేకపోవడం అత్యంత విచారకరం. రైతులకు సంబంధించినటువంటి రుణమాఫీ, ఉద్యోగ వర్గాలు ఎదురుచూస్తున్న ఆదాయపన్ను రాయితీ, బీసీలకు రిజర్వేషన్ల పెంపు, జనగణన, ఎస్సీ ఎస్టీ వర్గీకరణ , వివిధ రాష్ట్రాలలో జాతీయ ప్రాజెక్టుల హోదా ప్రకటించడంతోపాటు విభజన హామీలను అమలు చేసే విషయంలో ఎక్కడా కూడా స్పష్టమైనటువంటి హామీలు ఉన్న దాఖలా లేదు. ఇక మహిళలు, యువత ,రైతులు, పేదలు అనేక రకాలుగా చిత్రవధకు గురవుతూ ఉంటే వారి జీవన కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గి విద్యా వైద్యానికి తమ ఆదాయంలో భారీగా ఖర్చు చేస్తున్న కారణంగా పేదరికం రోజురోజుకు పెరిగిపోతూ ఉంటే "వికసిత భారతాన్ని" ఆవిష్కరిస్తామని ప్రకటిస్తున్నా రు కానీ గత పదే ళ్లుగా పై నాలుగు రంగాలు పూర్తి నిర్లక్ష్యానికి గురైన విషయా న్ని మాత్రం బిజెపి ఎక్కడ అంగీకరించిన దాఖలా లేదు. ఉచితాలు తాయిలాలను వ్యతిరేకించినట్లు కనపడుతు న్నటువంటి బిజెపి దేశంలోని 81 కోట్ల మందికి ఉచితంగా రేషన్ బియ్యాన్ని మరో నాలుగు సంవత్సరాలు ఇస్తానని ప్రకటించడం అంటే గత పదేళ్లలో ఈ దేశంలో పేదరికం తగ్గకపోగా మరో నాలుగేళ్ల పాటు కొనసాగి స్తామంటే పేదలను పేదలుగా కొనసాగిం చడమే అని అర్థమవుతున్నది. పైగా ఇటీ వల ప్రధాని 25 కోట్ల మంది పేదరికం నుండి విముక్తి చెందినారు అని ప్రకటించి నప్పటికీ అందు కు సంబంధించిన దాఖ లాలు కానీ ఆయా రంగాలు బలోపేతం కావడం కానీ మనకు ఎక్కడా కనిపించడం లేదు. దేశవ్యాప్తంగా ప్రజల నుండి వచ్చిన 15 లక్షల సూచనలతో ఈ మ్యానిఫెస్టోను రూపొందించినట్లుగా బిజెపి నాయకులూ ప్రకటించినప్పటికీ , మేనిఫెస్టో విడుదల కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించిన ప్పటికీ అందులో ఉన్నటువంటి అంశాలు ప్రజలను ప్రభావితం చేసేవిగా లేకపోవ డం ప్రజలు ఆలోచించడానికి కారణమవు తున్నది. ఈ సందర్భంలో బిజెపి మూడో సారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుందని విపక్షాల ప్రచార నేపథ్యంలో ప్రధాని మోదీ స్వయంగా అలాంటి ప్రస్తావనలేదని అంబేద్కర్ వచ్చిన స్వయంగా ఆ పని సాధ్యం కాదని ప్రకటించినప్పటికీ ఇటీవలి కాలంలో హామీల స్థానంలో గ్యారెంటీ అనే పదాన్ని కాంగ్రెస్ వాడుకలోనికి తెచ్చిన నేపథ్యంలో బిజెపి కూడా గ్యారెంటీ అనే పదాలను తన మేనిఫెస్టోలో వాడి ఆకర్షిం చడానికి మాత్రమే ప్రయత్నం చేస్తున్నది. కానీ మౌలిక రంగాలను అభివృద్ధి చేయ డంతో పాటు విద్యా వైద్యం సామాజిక న్యాయాన్ని ఉచితంగా దేశ ప్రజలందరికీ అందిస్తామని ఎక్కడా ప్రకటించకపోవడం 77 ఏళ్ల స్వతంత్ర భారతంలో సిగ్గుపడాల్సిన విషయం. ఇక స్వయంగా ప్రధాని సంకల్ప పత్రం పేరుతో ప్రకటించినప్పటికీ వీటిని కచ్చితంగా అమలు చేయడానికి సంబంధించి ఎటువంటి చట్టం ఈ దేశంలో లేదు అందుకే అన్ని రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల సందర్భంలో తాయిలాలను గ్యారంటీలను ప్రకటించి ఆ తర్వాత మాట మార్చడం రివాజుగా మార్చుకున్న నేపథ్యంలో మేనిఫెస్టోలకు చట్టబద్ధతను కల్పించడం పైన దేశవ్యాప్త చర్చ జరగడంతో పాటు న్యాయ వ్యవస్థ కూడా సీరియస్ గా పరిశీలిస్తే కానీ రాజకీయ పార్టీల ఎత్తుగడలను అడ్డుకోలేము. ముఖ్యంగా వ్యక్తి పేరున కొనసాగే టువంటి వ్యవస్థ కాని ప్రభుత్వం కానీ మన జాలదని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏనాడో చేసిన హెచ్చరికను ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం ఆలోచించి ప్రజల ఆకాంక్షలు డిమాండ్లను కేంద్రంగా చేసుకొని మేనిఫెస్టో ప్రకటిస్తే బాగుంటుంది. ఇక ఇటీవల కాలంలో రామాలయము, మతము, ప్రజల విశ్వాసాలను ప్రధానంగా చేసుకొని ఎన్నికల్లో ప్రచారం చేయడం కూడా ప్రజలను ఆకర్షించని అంశంగా భావించవలసి ఉంటుంది. "ఆకలితో అలమటించే వాడికి కడుపు నింపడం, అవమాన భారంతో కృంగిపోయే వాడికి ఆత్మగౌరవాన్ని అందించడం మాత్రమే ఈ దేశ ప్రణాళికల్లో కీలక అంశాలు కావాలి". అవి లేనంతవరకు ఎన్ని మ్యానిఫెస్టోలు ఎంత హుందాగా ప్రదర్శించిన ప్రకటించిన ప్రయోజనం శూన్యం. "అవసరాన్ని బట్టి రాజ్య వ్యవస్థను మార్చుకునే క్రమంలో ప్రజలు నిర్ణయం తీసుకుంటారు. అని అంబేద్కర్ చేసినటువంటి సూచన ఈ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఓటర్లు ప్రజలు తగిన నిర్ణయం తీసుకోవడం ద్వారా ఈ దేశ భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేయాల్సినటు వంటి అవసరం సమయం ఆసన్నమైనది.




# తెలంగాణపై ప్రధాని మోదీ స్పెషల్ ఫోకస్..



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**

పార్లమెంట్ ఎన్నికలపై బీజేపీ దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారయ్యింది. ఈనెల 30, మే 3, 4 తేదీలలో మోదీ పర్యటించనున్నారు. ఈనెల 30న హైదరాబాద్‌లోని వివిధ రంగాల ప్రముఖులతో సమావేశం కానున్నారు. మే 4వ తేదీన నారాయణ పేట్, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాల్లో బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. కాగా పార్లమెంట్ ఎన్నికలపై కమలం పార్టీసీరియస్ ఫోకస్ పెట్టింది. తెలంగాణలో బీజేపీ అగ్రనేతలు వరసగా పర్యటించనున్నారు. ఈ క్రమంలో గురువారం కేంద్ర మంత్రి అమిత్ షా వస్తున్నారు. రేపు మధ్యహాన్నం 12 గంటలకు సిద్దిపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందనరావుకు మద్దతుగా ఆయన ప్రచారం చేయనున్నారు.కాగా గురువారం కేంద్ర మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటనకు వస్తున్నారని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. గురు, శుక్రవారాలు బన్సల్ తెలంగాణలో పర్యటిస్తారని పెద్ద సభలు, సమావేశాల కంటే డోర్ టు డోర్ ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మే నెల 13వ తేదీ వరకు నిర్మాణాత్మకంగా ప్రచారం సాగుతుందని చెప్పారు.ఎన్నిలకు కేవలం రెండు వారాలు ఉండడంతో బీజేపీ హైకమాండ్ తెలంగాణపై దృష్టి పెట్టింది. వరుసగా పార్టీ అగ్రనేతలు రాష్ట్రంలో పర్యటించనున్నారు. వారానికి మూడు లేదా నాలుగు సభలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం కేంద్రమంత్రి అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు. సిద్ధిపేటలో జరగనున్న భారీ బహిరంగ సభలో అమిత్ షా పాల్గొని ప్రసంగిస్తారు.

# తెలంగాణలో ఇంటర్ ఫలితాలు వెల్లడి..




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**

తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు -2024) వెల్లడయ్యాయి. ఇవాళ (బుధవారం) ఉదయం 11 గంటలకు నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఇంటర్ ఫలితాలను వెల్లడించారు. ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్స్‌కు సంబంధించిన ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు.

**బాలికలదే పైచేయి..**

ఫస్టియర్‌లో 60.01 శాతం, సెకండియర్‌లో 64.19 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు మొత్తం 4.78 లక్షల విద్యార్థులు హాజరుకాగా.. 2.87 లక్షల మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ పరీక్షలకు మొత్తం 5.02 లక్షల మంది హజరవగా.. 3.22 లక్షల మంది పాసయ్యారు. ఎప్పటిలాగే ఈసారి కూడా బాలుర కంటే బాలికలదే పైచేయిగా ఉంది. బాలికల కేటగిరీలో ఫస్టియర్‌లో 68.35 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా.. బాలుర కేటగిరీలో కేవలం 51.5 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్ బాలికల కేటగిరీలో 72.53 శాతం మంది ఉత్తీర్ణులు కాగా.. బాలుర కేటగిరీలో 56.1 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఇక జిల్లాల వారీగా చూసుకుంటే ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా 71.7 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో ఉండగా.. మేడ్చల్ జిల్లా 71.58 శాత ఉత్తీర్ణతతో ద్వితీయ స్థానంలో, ములుగు జిల్లా 70.01 శాతం ఉత్తీర్ణతతో తృతీయ స్థానంలో నిలిచాయి. అదేవిధంగా సెకండ్ ఇయర్ ఫలితాల్లో 82.95 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లాకు ప్రథమ స్థానం, 79.31 శాతం ఉత్తీర్ణతతో మేడ్చల్ జిల్లాకు ద్వితీయ స్థానం, 77.63 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లాకు తృతీయ స్థానం దక్కాయి. ఇక గ్రూప్‌ల వారీగా చూస్తే ఫస్టియర్ ఎంపీసీలో 68.52 శాతం, బీపీసీలో 67.34 శాతం, సీఈసీలో 41.73 శాతం, హెచ్ఈసీలో 31.57 శాతం, ఎంఈసీలో 50.51 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. అదేవిధంగా సెకండియర్ ఎంపీసీలో 73.85 శాతం, బీపీసీలో 67.52 శాతం, సీఈసీలో 44.81 శాతం, హెచ్ఈసీలో 43.51 శాతం, ఎంఈసీలో 59.93 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు.

**ఫలితాల కోసం లింకులు..**

ఫలితాల కోసం విద్యార్థులు www.ntnews.com, www.telanganatoday.comవెబ్‌సైట్‌లను సంప్రదించవచ్చు. అదేవిధంగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లు అయిన https://tsbie.cgg.gov.in, http://results.cgg.gov.inలో కూడా ఫలితాలను చూసుకోవచ్చు.

# బీజేపీని అడ్డుకునే దమ్ము ఒక్క బీఆర్ఎస్‌కే ఉంది

**మేడ్చల్ మల్కాజ్‌గిరి,జై భీమ్ న్యూస్ :**

బీజేపీని అడ్డుకునే దమ్ము ఒక్క బీఆర్ఎస్‌కే ఉందని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. 2014, 2019 ఎన్నికల్లో కూడా బీజేపీని అడ్డుకున్నది బీఆర్ఎస్ మాత్రమే అని స్పష్టం చేశారు. మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా కేటీఆర్ రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. ఈటల రాజేందర్, బండి సంజయ్, రఘునందన్ రావు, అర్వింద్, సోయం బాపురావును ఓడించిందెవరు..? అని కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ లీడర్లు అందరిని ఓడించింది బీఆర్ఎస్ మాత్రమే. బీజేపీని ఓడించే దమ్ము లేని కాంగ్రెస్‌కు ఓటు వేసి వృథా చేయొద్దు. కొందరు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటి అని ప్రచారం చేస్తున్నారు. నిజంగా బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటైతే కేసీఆర్ కూతురు జైల్లో ఉండేదా? తప్పుడు ప్రచారాలను మైనార్టీలు నమ్మవద్దు. బీజేపీని ఓడించే దమ్ము లేకనే రాహుల్ గాంధీ కేరళ నుంచి పోటీ చేస్తున్నాడు. మరోసారి కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మొత్తం పథకాలను రేవంత్ రెడ్డి బంద్ పెడతడు. ఏమీ చేయకపోయినా సరే ఓట్లు వేశారంటూ అన్ని పథకాలను ఆపేస్తడు. కాంగ్రెస్ చెప్పిన అన్ని పథకాలు అమలు కావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలె అని కేటీఆర్ చెప్పారు.గత పదేళ్లలో హైదరాబాద్‌కు, తెలంగాణకు బీజేపీ ఏం చేసింది లేదు. ఉప్పల్, అంబర్‌పేట్‌లో పదేళ్లలో రెండు ఫ్లై ఓవర్లు కూడా కట్టలేకపోతున్నారు. మేము 36 ఫ్లై ఓవర్‌లు కడితే రెండు కూడా కట్ట చేతకాని బీజేపీకి ఓట్లు అడిగేందుకు సిగ్గు ఉందా? మోడీ వచ్చిన నాడు రూ. 400 సిలిండర్. ఇప్పుడు రూ. 1100. మోడీ వచ్చిన నాడు ముడి చమురు వంద డాలర్లకు బ్యారెల్. ఇప్పుడు ముడి చమురు బ్యారెల్ కు 84 డాలర్లు. మరి తగ్గాల్సిన ధరలు ఎందుకు తగ్గలేదు. రూ. 70 పెట్రోల్ రూ. 110 అయ్యింది. పప్పు, ఉప్పు, చింతపండు, బస్సు, రైలు అన్ని ధరలు పెంచిండు. అందుకే మోడీని ప్రజలందరూ ప్రియమైన ప్రధాని కాదు పిరమైన ప్రధాని అని అంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ లేదు రాష్ట్రం ఆగమైందని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చర్చ జరుగుతోంది. కేసీఆర్ నిన్న మొత్తం అనుమానాలకు సమాధానాలను వివరంగా చెప్పిండు. రేవంత్ బక్వాస్ ప్రచారాలను తిప్పి కొట్టిండు. మీరు 10 స్థానాలు ఇస్తే మళ్లీ రాష్ట్రంలో కేసీఆరే రాజకీయాలను శాసించే పరిస్థితి వస్తది. మోడీ 400 సీట్లు అని బిల్డప్ ఇస్తున్నాడు. వాళ్లు పోటీ చేసేదే 420 సీట్లు. మోడీ గెలవడని అర్థమైంది కనుకనే ముస్లింల మీద ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడు. ఎన్డీఏ కూటమికి 200 దాటావు, ఇండియా కూటమి కి కూడా 150 సీట్లు దాటావు. అందుకే బీఆర్ఎస్‌కు ఎక్కువ సీట్లు ఇస్తే వాళ్లే మనల్ని బతిమిలాడే పరిస్థితి వస్తదని తెలిపారు. బడే భాయ్ మోడీకి మేలు చేసేందుకు చోటే భాయ్ రేవంత్ రెడ్డి మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ నుంచి డమ్మీ అభ్యర్థిని పెట్టిండు. రాష్ట్రంలో చాలా చోట్ల మోడీకి మేలు చేసేందుకు కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులను పెట్టింది. రాహుల్ గాంధీ ఏమో చౌకిదార్ చోర్ హై అంటాడు. రేవంత్ రెడ్డి ఏమో మోడీ హమారా బడే భాయ్ అంటాడు. రాహుల్ గాంధీ ఏమో లిక్కర్ స్కాం ఏం లేదంటాడు. కేజ్రీవాల్ అరెస్ట్ అన్యాయమని అంటాడు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం కవితమ్మ అరెస్ట్ కరెక్టే అంటాడు. రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ కోసం పనిచేస్తుండా మోడీ కోసం పనిచేస్తుండా ? అని ప్రశ్నించారు



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# ఉక్రెయిన్ యుద్ధంలో ఐదు లక్షల మంది సైనికులు మృతి

**జై భీమ్ న్యూస్ డెస్క్:**
ఫిబ్రవరి 2022 నుంచి ఇప్పటివరకు జరిగిన యుద్ధంలో మరణించిన ఉక్రెయిన్ సైనికుల సంఖ్య దాదాపు ఐదు లక్షలకు చేరుకున్నదని రష్యా రక్షణ మంత్రి సెర్గీ షోయిగు మంగళవారం పేర్కొన్నారు. రష్యా దళాలు ముందుగా చొరవతీసుకుని వారి ప్రత్యర్థులను వెనక్కి నెట్టివేస్తున్నాయని, కీవ్ దళాలు తమ రక్షణాత్మక స్థానాలలో నిలదొక్కుకోకుండా నిరోధిస్తున్నాయని షోయిగు మంత్రివర్గ సమావేశంలో చెప్పారు. కీవ్ కోసం అమెరికా 60 బిలియన్ల కంటే ఎక్కువ సైనిక సహాయాన్ని కేటాయించడం గురించి కూడా రక్షణ మంత్రి ప్రస్తావించారు. ఈ చర్య ఉక్రేనియన్ దళాల "ఓటమిని నిరోధించడానికి" మాత్రమే ఉద్దేశించబడిందని అతను పేర్కొన్నారు.అయితే డబ్బు యుద్ధరంగంలో పరిస్థితిని గణనీయంగా ప్రభావితం చేయదని, ఎందుకంటే నిధులలో చాలా వరకు అమెరికా యుద్ధ పరిశ్రమలకు చేరతాయనే విషయం అందరికీ తెలిసిందే నని ఆయన అన్నారు. "తమ ప్రయోజనాల కోసం రష్యాతో జరిగే పోరాటంలో ఉక్రేనియన్లు చనిపోతున్నారని అమెరికన్ అధికారులకు తెలుసు" అని షోయిగు అన్నారు. రష్యాతో అమెరికా నేరుగా పోరాడటం కంటే ఉక్రెయిన్‌కు డబ్బు చెల్లించి యుద్ధం చేయించటం ఉత్తమమని అమెరికాకు బాగా తెలుసని కూడా ఆయన అన్నారు. రక్షణ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచటంలోను, పోరాట పరిస్థితికి అనుగుణంగా సైనిక వ్యూహాలను రూపొందించటంలోను రష్యా ఆరితేరటాన్ని షోయిగు ప్రశంసించారు. ఉక్రెయిన్‌కు పాశ్చాత్య ఆయుధాలను సరఫరా చేయడాని కి ఉపయోగించే లాజిస్టిక్స్ హబ్‌లపైన, ఆయుధ డిపోలపైన రక్షణ మంత్రిత్వ శాఖ సుదూర దాడులను కొనసాగిస్తుందని ఆయన చెప్పారు. ఉక్రెయిన్ సైన్యంలో నిర్బంధంగా పౌరులను చేర్చటానికి ఉద్దేశింపబడిన చట్టంపైన ఈ నెల ప్రారంభంలో ఉక్రేనియన్ ప్రెసిడెంట్ వ్లాదిమిర్ జెలెన్స్కీ సంతకం చేశారు. సైన్యంలో చేరకుండా తప్పించుకునే వారిని ఈ చట్టం కఠినంగా శిక్షిస్తుంది. ఫిబ్రవరిలో అతను తొలగించిన ఉక్రెయిన్ మాజీ సైనిక ప్రధానాధికారి వాలెరీ జలుజ్నీచే ప్రతిపాదించబడిన 500,000 సమీకరణ లక్ష్యాన్ని తాను అధికమని భావిస్తున్నట్లు జెలెన్స్కీ చెప్పారు.పెద్ద ఎత్తున అమెరికా సహాయం చెయ్యాలని ఉక్రెయిన్ అభ్యర్థించి చాలా నెలలు గడిచింది.

# బైడెన్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల భారీ నిరసనలు..

**జై భీమ్ న్యూస్ డెస్క్:**
గాజాపై ఇజ్రాయెల్ దాడుల ఘటన తాజాగా అమెరికాను తాకింది. గాజాపై దాడులకు వ్యతిరేకంగా అగ్ర రాజ్యం అమెరికాలో నిరసనలు పీక్ స్టేజ్‌కు చేరుకున్నాయి.అధ్యక్షుడు జో బైడెన్‌కు వ్యతిరేకంగా అమెరికాలోని పలు యూనివర్సిటీ విద్యార్థులు నిరసనలకు దిగారు. దీంతో, ఉద్రిక్తత నెలకొనడంతో 133 మంది విద్యార్థులను అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం.. గాజాపై దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా బైడెన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా అమెరికాలో విద్యార్థులు నిరసనలకు దిగారు. రోడ్లకు మీదకు వచ్చి భారీస్థాయిలో ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిరసనల్లో భాగంగా అమాయకులైన పాలస్తీనా మహిళలు, చిన్నారుల మరణాలకు బైడెన్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా.. అమెరికాలోని యేల్, ఎంఐటీ, హార్వర్డ్, కొలంబియా తదితర యూనివర్సిటీల్లో విద్యార్థులు నిరసనలు చేపట్టారు. దీంతో, అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్నాయి. దీంతో, రంగంలోకి దిగిన పోలీసులు దాదాపు 133 మంది విద్యార్థులను అరెస్ట్ చేశారు. ఇక, విద్యార్థుల ఆందోళనలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరోవైపు.. విద్యార్థుల నిరసనల నేపథ్యంలో కొలంబియా యూనివర్సిటీలో తరగతి గదులను మూసివేశారు. మిగిలిన సెమిస్టర్‌కు హైబ్రీడ్ పద్ధతిని అనుసరించనుంది. ఇక, తరగతులు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని కొలంబియా యూనివర్సిటీ ప్రెసిడెంట్ తెలిపారు.

# దేశం కోసం మా అమ్మ తాళినే త్యాగం చేసింది

**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్:**
దేశం కోసం మా అమ్మ మంగళ సూత్రాన్నే త్యాగం చేసిందంటూ ప్రధాని మోడీ వ్యాఖ్యలను ప్రియాంక గాంధీ ఘాటుగా స్పందించారు. కర్ణాటక రాజధాని బెంగళూ రులో జరిగిన బహిరంగ సభలో ప్రియాంక మాట్లాడుతూ.. "గత రెండు రోజులుగా కాంగ్రెస్ వాళ్లు మీ మంగళ సూత్రం, బంగారం లాక్కోవాలనుకుంటున్నారని బిజెపి నేతలు ప్రచారం చేస్తున్నారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అయ్యింది, 55 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది, అప్పుడు ఎవరైనా బంగారం లాక్కున్నారా? మీ మంగళ సూత్రాన్ని గుంజుకున్నారా? దేశంలో యుద్ధం జరిగినప్పుడు, ఇందిరా గాంధీ తన బంగారాన్ని దేశానికి అందించారు. ఈ దేశం కోసం నా తల్లి మంగళసూత్రాన్ని (రాజీవ్ గాంధీని) త్యాగం చేశారు." అని అన్నారు. "మంగళసూత్రం' ప్రాముఖ్యతను మోడీజీ అర్థం చేసుకుని ఉంటే ఇలాంటి మాటలు మాట్లాడేవారు కాదు.. నోట్ల రద్దు జరిగినప్పుడు మహిళల పొదుపు సొమ్మును ఎత్తుకెళ్లారు..



రైతుల నిరసనలో 600 మంది రైతుల ప్రాణాలు బలిగొన్నారు. ఆ రైతుల ఇల్లాలి 'మంగళసూత్రం' గురించి ఆలోచించాడా? మణిపూర్‌లో మహిళను వివస్త్రగా ఊరేగించినప్పుడు, ఆమె 'మంగళసూత్రం' గురించి ఆయన ఆలోచించాడా? ఈరోజు మహిళలను భయపెట్టడానికి అలాంటి మాటలు మాట్లాడుతున్నాడు.

వారు భయపడి ఓటు వేస్తారని భావిస్తున్నాడు" అని అన్నారు. సత్య మార్గంలో నడవడం, ఇతరులకు సేవ చేయాలనే స్ఫూర్తితో దేశానికి సేవ చేయడం హిందూ సంప్రదా యంతోపాటు రాజకీయ సంప్రదాయమని ప్రియాంక అన్నారు. పార్టీలకు అతీతంగా గత ప్రధానమంత్రులందరూ దేశ ప్రజల కోసం అంకితభావంతో పనిచేశారు. అయితే నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వంలో అబద్ధాలే ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ప్రభుత్వాలను పడగొట్టడానికి ప్రజాస్వామ్య విలువలన్నింటినీ తుంగలో తొక్కిన బిజెపిని ఖండించే సాహసం ఎవరూ చేయడం లేదు అని తెలిపారు.

# నాడు ఫుల్‌పేజీ ప్రకటనలిచ్చారు.. మరి క్షమాపణలు..

**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్:**
క్షమాపణలు చెబుతూ వార్తా పత్రికల్లో ఇచ్చిన ప్రకటనలు, ఉత్పత్తులకు సంబంధించి గతంలో మీరు ఇచ్చిన ఫుల్ పేజీ ప్రకటనలకన్నా పరిమాణంలో పెద్దవా.. ఖరీదైనవా? అని పతంజలి ఆయుర్వేద్ సంస్థను, దాని సహ వ్యవస్థాపకులు, యోగా గురు బాబా రామ్‌దేవ్‌ను సుప్రీంకోర్టు మంగళవారం ప్రశ్నించింది. తమ ఆయుర్వేద ఉత్పత్తుల గురించి అభ్యంతరకరమైన, తప్పుదోవ పట్టించేవిధంగా ప్రకటనలను ప్రచురించినందుకు సుప్రీంకోర్టు ధిక్కార చర్యను పతంజలి, బాబా రామ్‌దేవ్, అతని సహచరుడు ఆచార్య బాలకృష్ణ ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. తప్పుదోవ పట్టించే ప్రకటనలు నిలిపివేస్తామని గత ఏడాది నవంబరులో సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీని కూడా ఉల్లంఘించారు. వారు సమర్పించిన అఫిడవిట్లపై కూడా సుప్రీంకోర్టు అసంతృప్తిగా ఉంది. గత విచారణలో వీరు ముగ్గురూ బహిరంగ క్షమాపణలు చెబుతామని కోర్టుకు తెలిపారు. దీని గురించి మంగళవారం విచారణలో వివరాలు వెల్లడిస్తూ దేశవ్యాప్తంగా 67 వార్తాపత్రికల్లో క్షమాపణలు ప్రచురితమయ్యాయని వారి తరుపున న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టుకు తెలిపారు. పది లక్షల రూపాయలు ఖర్చయ్యాయని చెప్పారు. దీనికి జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం స్పందిస్తూ 'క్షమాపణలు చెబుతూ మీరు ఇచ్చిన ప్రకటనలు గతంలో ఇచ్చిన ఫ్రంట్ పేజీ ప్రకటనల కంటే పెద్దవా.. వాటి కంటే ఎక్కువ ఖర్చయిందా' అని ప్రశ్నించింది. ప్రచురించిన క్షమాపణలు యొక్క 'బ్లో-అప్' కాపీలను కంపైల్ చేసి రిపోర్టు ఇవ్వాలని కోరింది. 'క్షమాపణలు ప్రచురించిన వార్తపత్రికల వాస్తవ కాపీలను చూడాలనుకుంటున్నాం. ఏ పేజీలో ప్రచురించారు. ఎప్పుడు ప్రచురించారు అనే విషయాలను తెలుసుకోవాలనుకుంటున్నాం' అని తెలిపింది. ఈ వివరాలను సమర్పించేందుకు ఈ నెల 30 వరకూ న్యాయవాది రోహత్గీకి సమయం ఇచ్చింది. ఈ సందర్భంగా కేంద్రానికి కూడా ధర్మాసనం మొట్టికాయలు వేసింది. అభ్యంతరకరమైన ప్రకటనలపై చర్యలు తీసుకునే డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ రూల్స్ 1945లో రూల్ 170ను ఈ కేసులో విస్మరించడంపై కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నుంచి ధర్మాసనం వివరణ కోరింది. స్వతంత్ర నిపుణుల సంఘం ఈ రూల్ 170ను సిఫారసు చేసినా, తరువాత కేంద్రం ఎలాంటి వివరణ లేకుండా ఈ రూల్‌ను తొలగించడంపై కోర్టు విస్మయం వ్యక్తం చేసింది. 'వినియోగదారులను రక్షిస్తామని, అభ్యంతరకర ప్రకటనలపై చర్యలు తీసుకుంటామని మంత్రి పార్లమెంట్‌లో హామీ ఇస్తారు. ఈ కేసులో రూల్ 170ను తొలగించారు' అని తెలిపిన జస్టిస్ కోహ్లి ఈ విషయంపై కేంద్రాన్ని వివరణ కోరారు. అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గత రెండేళ్లలో ఆయుష్ మంత్రిత్వ శాఖ దృష్టికి 948 అభ్యంతరకర ప్రకటనల ను తీసుకుని వెళ్లిందని, "దీనిపై మీరు ఎలాంటి తదుపరి చర్య తీసుకున్నారు?" అని జస్టిస్ కోహ్లి ప్రశ్నించారు. ఈ కేసులో కన్జ్యూమర్ అఫైర్స్, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ మంత్రిత్వ శాఖలను కూడా కోర్టు పార్టీలుగా చేర్చింది. ఈ కేసు తదుపరి విచారణను మే 7కి వాయిదా వేశారు.



# ఇరాన్‌తో వ్యాపారమా?



**జై భీమ్ న్యూస్ డెస్క్:**
ఇరాన్‌తో వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అగ్రరాజ్యం అమెరికా పాకిస్తాన్‌ను హెచ్చరించింది. ఇరాన్‌తో వ్యాపార ఒప్పందాలను పరిగణలోకి తీసుకునే ముందు ఆంక్షల ప్రమాదాన్ని ఆలోచించాలని వార్నింగ్ ఇచ్చింది.అదే విధంగా పాకిస్తాన్ బాలిస్టిక్ మిసైల్ కార్యక్రమానికి వస్తువుల సరఫరా చేసే దేశాలపై ఆంక్షలు విధిస్తామని యూఎస్ విదేశాంగ శాఖ డిప్యూటీ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ హెచ్చరించారు. 'సామూహిక విధ్వంసక ఆయుధ సంస్థల విస్తరణలు ఎక్కడ జరిగినా వాటికి వ్యతిరేకంగా ఆంక్షలు విధిస్తాం. చర్యలు తీసుకోవటం కొనసాగిస్తాం. ముఖ్యంగా ఇరాన్‌తో వ్యాపార ఒప్పందాలు చేసుకునే ముందు ఆంక్షల ప్రమాదాన్ని పాకిస్తాన్ ఆలోచించుకోవాలి. చైనా.. పాకిస్తాన్ బాలిస్టిక్ క్షిపణీ కార్యక్రమానికి పరికరాలు, వస్తువులను సరాఫరా చేయటం మేము గమనించాం ' అని వేదాంత్ పటేల్ అన్నారు. ఇరాన్ అధ్యక్షుడు పాక్ పర్యటన సందర్భంగా ఇరు దేశాలు మధ్య 8 వాణిజ్య ఇరుదేశాలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఇరు దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, సాంస్కృతిక ఒప్పందాలు కుదుర్చుకోవటంలో చర్చలు కొనసాగుతున్నా పాక్ స్థానిక మీడియా పేర్కొంది. ఈ నేపథ్యంలో పాక్‌పై అమెరికా హెచ్చరికలు తీవ్ర చర్చనీయాశం అయింది.

# భారత విద్యార్థులకు నాసా అవార్డులు




**జై భీమ్ న్యూస్ డెస్క్:**
అమెరికాకు చెందిన అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా' నిర్వహించిన హ్యూమన్ ఎక్స్ ప్లోరేషన్ రోవర్ చాలెంజ్‌లో మన విద్యార్థులు సత్తా చాటారు.న్యూఢిల్లీ ముంబైకి చెందిన భారతీయ విద్యార్థుల బృందాలు నాసా అవార్డులను గెలుచుకున్నాయి.అలబామా రాష్ట్రంలోని హంట్స్ విల్లేలో ఉన్న అమెరికా అంతరిక్ష రాకెట్ కేంద్రంలో ఈ నెల 19, 20 తేదీల్లో ఈ పోటీలు జరిగాయి. ఢిల్లీకి చెందిన కేఐఈటీ గ్రూప్ విద్యాసంస్థకు చెందిన స్టూడెంట్స్ క్రాష్ అండ్ బర్న్ విభాగంలో అవార్డును గెలుచుకున్నట్లు నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ప్రకటించింది. అలాగే ముంబైకి చెందిన ద కనాకియా ఇంటర్నేషనల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు రూకీ ఆఫ్ ద ఇయర్ అవార్డును గెలుచుకున్నారు. కాగా ఈ పోటీలో అమెరికాలోని డాలస్‌కు చెందిన పారిష్ ఎపిస్కోపల్ స్కూల్ హైస్కూల్ విభాగంలో తొలి బహుమతి సాధించింది. అలాగే కాలేజీ, యూనివర్సిటీ విభాగంలో హంట్స్ విల్లేకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ అలబామా ప్రథమ బహుమతిని గెల్చుకుంది. ప్రపంచవ్యాప్తంగా 600 మందికిపైగా విద్యార్థులతో కూడిన 72 టీమ్స్ ఈ వార్షిక పోటీలో పాల్గొన్నాయి. అమెరికాలోని 24 రాష్ట్రాలతోపాటు డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా, ప్యూర్టోరికో, భారత్ సహా మరో 13 దేశాల నుంచి 42 కాలేజీలు, యూనివర్సిటీలు, 30 హైస్కూళ్ల విద్యార్థులు ఈ పోటీలో తన ప్రతిభను చాటారు.

# వీసా పొడిగింపు వివాదంతో..

**జై భీమ్ న్యూస్ డెస్క్:**
వీసా గడువు పొడిగించడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరించడం, ఆస్ట్రేలియా ప్రభుత్వం జోక్యం అనంతరం పొడిగించినా, ఆ విషయాన్ని సకాలంలో తెలియజేయకపోవడంతో ఆస్ట్రేలియా జర్నలిస్టు అవనీ దియాస్ భారతదేశం నుంచి స్వదేశం వెళ్లిపోవాల్సివచ్చింది. భారత్‌లో లోక్‌సభ ఎన్నికలు ప్రారంభమైన ఈ నెల 19న భారతదేశాన్ని విడిచిపెట్టాల్సి వచ్చిందని మంగళవారం అవని దియాస్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఆస్ట్రేలియా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ దక్షిణాసియా బ్యూరో చీఫ్‌గా అవనీ దియాస్ బాధ్యతలు నిర్వహించేవారు. తన రిపోర్టింగ్ 'హద్దులు దాటింది' అని ఆరోపిస్తూ తన వీసా పొడిగింపును మోడీ ప్రభుత్వం నిరాకరించిందని చెప్పారు. తనకు ఎన్నికల అక్రిడిటేషన్ కూడా రాదని అధికారులు చెప్పారని ఆమె తెలిపారు. మోడీ గొప్పగా చెప్పే 'ప్రజాస్వామ్య తల్లి' దేశంలో లోక్‌సభ ఎన్నికలు ప్రారంభమైన రోజున ఆ దేశాన్ని వీడాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ప్రభుత్వం జోక్యం తరువాత తన వీసాను రెండు నెలలు పాటు భారత ప్రభుత్వం పొడిగించిందని, కానీ ఈ విషయం తాను విమానం ఎక్కడానికి '24 గంటల కంటే తక్కువ సమయం'లో తెలిసిందని చెప్పారు.

# రోహిత్ తర్వాత హార్దిక్ కాదు.. కెప్టెన్ అతనేనట?



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

భారత జట్టుకు రోహిత్ శర్మ తర్వాత కెప్టెన్ ఎవరు.. గత కొంతకాలం నుంచి ఇండియన్ క్రికెట్లో ఇదే విషయంపై చర్చ జరుగుతూ ఉంది అన్న విషయం తెలిసిందే. ఒకప్పుడు రిషబ్ పంత్ శ్రేయస్ అయ్యర్ లాంటి ప్లేయర్లు ఇక రోహిత్ తర్వాత కెప్టెన్లు అయ్యే ఛాన్స్ ఉంది అంటూ వార్తలు వచ్చాయి.కానీ ఆ తర్వాత ఐపీఎల్లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ గా హార్దిక్ పాండ్యా సక్సెస్ కావడంతో అందరినీ వెనక్కినట్టే అతను కెప్టెన్సీ రేసులోకి ముందుకు వచ్చేసాడు.అయితే ఆ తర్వాత కాలంలో రోహిత్ శర్మ టి20 ఫార్మాట్ కు విశ్రాంతి తీసుకున్నప్పుడల్లా హార్దిక్ పాండ్యానే జట్టును ముందుకు నడిపిస్తూ వచ్చాడు అన్న విషయం తెలిసిందే. దీంతో రోహిత్ తర్వాత కెప్టెన్ ఎవరు అంటే హార్దిక్ పాండ్యానే అందరూ ఫిక్స్ అయిపోయారు. అయితే కొన్నాళ్లపాటు టీం ఇండియా ఫ్యూచర్ కెప్టెన్సీ రేసులో అటు శుభమన్ గిల్ పేరు కూడా వినిపించింది. ఇండియన్ క్రికెట్లో యువరాజుగా పేరు సంపాదించుకున్న గిల్ తన ఆట తీరుతో ఆకట్టుకున్నాడు. అయితే ఇక ఇప్పుడు హార్దిక్ పాండ్యా వెళ్లిపోయిన తర్వాత గుజరాత్ టైటాన్స్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన గిల్ అదరగొడుతు న్నాడు. దీంతో కెప్టెన్సీ రేసులో ఇక అతని పేరు మళ్లీ వినిపించడం మొదలుపెట్టింది. ఇదే విషయం గురించి టీమిండియా మాజీ ఆటగాడు సురేష్ రైనా స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత జట్టుకు రోహిత్ శర్మ తర్వాత శుభమన్ గిల్ కెప్టెన్ కావచ్చు అంటూ అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం ఐపీఎల్ లో గుజరాత్ జట్టుకు గిల్ సారథ్యం భాగిస్తున్నాడు. రోహిత్తో కలిసి ఈ యంగ్ ఓపెనర్ భారత్ జట్టుకు అద్భుతమైన ఆరంభాలు కూడా ఇస్తున్నాడు. ఇక రానున్న రోజుల్లో ఇక రోహిత్ శర్మ రిటర్మెంట్ ప్రకటించిన తర్వాత టీమ్ ఇండియాకు గిల్ కెప్టెన్ గా మారే అవకాశం ఉంది అంటూ సురేష్ రైనా అభిప్రాయపడ్డాడు.

# చెపాక్‌లో చెన్నైకు చెక్ గైక్వాడ్ సెంచరీ వృథా




**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

చెపాక్ స్టేడియంలో ఎదురులేని చెన్నైకు లక్నో జట్టు చెక్ పెట్టింది. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో లక్నో బ్యాటర్ మార్కస్ స్టొయినీస్(124నాటౌట్‌బీ 63బంతుల్లో 13ఫోర్లు, 6సిక్సర్లు) ఒంటిచేత్తో మ్యాచ్‌ను ముగించాడు. అంతకుముందు టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన చెన్నై జట్టు కెప్టెన్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అజేయ శతకానికి తోడు.. శివమ్ దూబె అర్ధసెంచరీలతో మెరవడంతో సొంతగడ్డపై చెన్నై సూపర్ కింగ్స్ 210పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో లక్నో ఓపెనర్లు డికాక్(0), కెఎల్ రాహుల్(16) నిరాశపరిచినా.. స్టొయినీస్ (124నాటౌట్) అజేయ శతకంతో మ్యాచ్‌ను ముగించాడు. చివర్లో పూరణ్ (34), హుడా(17నాటౌట్) స్టొయినీస్‌కు సహకరించారు. దీంతో లక్నో జట్టు 19.3ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 213పరుగులు చేసి సంచలన విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ స్టొయినీస్‌కు లభించింది. తొలుత చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(108నాటౌట్)సెంచరీతో చెలరేగగా.. సిక్సర్ల శివం దూబే(66) తన తరహాలో రెచ్చిపోయాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నైకు టాపార్డర్ విఫలమైనా.. గైక్వాడ్ లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లపై విరుచుకు పడ్డాడు. రవీంద్ర జడేజా(16)తో మూడో వికెట్‌కు 52 పరుగులు జోడించిన గైక్వాడ్.. దూబే కలిసి చెన్నై స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ సీజన్‌లో ఓపెనింగ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న చెన్నైకి లక్నో పేసర్

హెన్రీ ఆదిలోనే షాకిచ్చాడు. ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌లోనే ఆఖరి బంతికి అజింక్యా రహానే(1)ను ఔట్ చేశాడు. 4పరుగులకే తొలి వికెట్ కోల్పో యిన చెన్నై.. డారిల్ మిచెల్(11) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. అయితే.. మొహ్సిన్ ఖాన్ ఓవర్‌లో జడేజా స్లో డెలివరీని అంచనా వేయలేక వికెట్ పారుసుకున్నాడు. ఆ తర్వాత వచ్చిన శివం దూబే అండతో గైక్వాడ్ మరింత చెలరేగి ఆడాడు. వీళ్లిద్దరూ ఎడాపెడా బౌండరీలు బాదడంతో చెన్నై స్కోర్ 150 దాటింది. యశ్ ఠాకూర్ ఓవర్లో వరుసగా సిక్స్, ఫోర్ బాదిన రుతురాజ్ ఐపిఎల్ రెండో సెంచరీని పూర్తి చేసుకు న్నాడు. ఇక మొహ్సిన్ ఖాన్ వేసిన 19వ ఓవర్లో దూబే సిక్సర్‌తో అర్ధసెం చరీని పూర్తి చేసుకున్నాడు. వీళ్లిద్దరూ నాల్గో వికెట్‌కు 104 పరుగులు జోడించడంతో చెన్నై జట్టు 20 ఓవర్లు ముగిసేసరికి 4వికెట్లు నష్టపోయి 210పరుగుల భారీస్కోర్ నమోదు చేసిం ది. లక్నో బౌలర్లు హెన్రీ, మొహి సిన్ ఖాన్, యశ్ ఠాకూర్‌లకు ఒక్కో వికెట్ దక్కాయి.

# చరిత్ర సృష్టించిన చాహల్..



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

టీమిండియా స్టార్ ప్లేయర్ యుజువేంద్ర చాహల్ గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. ఎందుకంటే దశాబ్ద కాలం నుంచి టీం ఇండియా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ఆటగాడు ఎప్పుడు జట్టులో కీలక ఆటగాడిగా కొనసాగుతూ ఉంటాడు.అద్భుతమైన ఆట తీరుతో ఆకట్టుకుంటూ ఉంటాడు. మరి ముఖ్యంగా ఎంతో మంది క్రికెట్ విశ్లేషకులు చాహల్ ను తెలివైన బౌలర్ అని కూడా అభివర్ణిస్తూ ఉంటారు. ఎందుకంటే ఏ బ్యాట్స్మెన్కు ఎక్కడ బంతి వేస్తే వికెట్ దక్కుతుంది అనే విషయం అతనికి బాగా తెలుసు.సిక్సర్లు ఫోర్లతో చలరేగిపోతున్న బ్యాట్స్మెన్లను సైతం ఇక అద్భుతమైన బంతులతో పెవిలియన్ పంపించగల సత్తా చాహల్ సొంతం అని చెప్పాలి. అయితే గతంలో ఐపీఎల్ రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు జట్టు తరపున కొనసాగిన చాహల్ ఇక ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అయితే ఇక ఇప్పుడు రాజస్థాన్ జట్టు విజయాలలో కీలకపాత్ర వహిస్తూ ఉన్నాడు అని చెప్పాలి. కాగా చాహల్ ను గత కొన్ని మ్యాచ్ల నుంచి ఒక అరుదైన రికార్డు ఊరిస్తుంది. అదే ఐపీఎల్లో 200 వికెట్ల మార్క్. ఇప్పటివరకు ఏ ఒక్క బౌలర్ కూడా ఐపీఎల్ హిస్టరీలో 200 వికెట్లు తీయలేదు. కానీ చాహల్ మాత్రం ఇటీవల ఈ అరుదైన రికార్డును సృష్టించాడు. 200 వికెట్లు తీసిన తొలి బౌలర్గా నిలిచాడు. ముంబై ఇండియన్స్ తో జరుగుతున్న మ్యాచ్లో ఈ మైలురాయిని అందుకున్నాడు. ఈ టోర్నమెంట్లో ఇప్పటివరకు 153 మ్యాచ్లు ఆడిన చాహల్ ఇలా 200 వికెట్స్ మైలురాయిణి అందుకోవడం గమనార్హం. అయితే గతంలో ఆర్సిబి తరపున మాత్రమే కాదు ముంబై ఇండియన్స్ తరపున కూడా ప్రాతినిధ్యం వహించాడు. ఇకపోతే

చాహల్ ప్రాతినిత్యం వహిస్తున్న రాజస్థాన్ రాయల్స్ జట్టు ఎంత అద్భుతంగా రాణిస్తున్న ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు ఇప్పటివరకు ఎనిమిది మ్యాచ్లలో ఏడింటిలో విజయం సాధించింది.

## ఢిల్లీ క్యాపిటల్స్‌కి బిగ్ షాక్..



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

ప్రస్తుతం ఇండియా లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ హడావిడి కొనసాగుతోంది. ఇక ఎక్కడ చూసినా కూడా క్రికెట్ ప్రేక్షకులందరూ కూడా మ్యాచ్ చూస్తూ తెగ ఎంటర్టైన్మెంట్ పొందుతూ ఉన్నారు.ఒకరకంగా చెప్పాలంటే ఇండియా మొత్తం క్రికెట్ పండుగ జరుగుతుంది అని చెప్పాలి. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు టీవీలకు అతుక్కు పోయి క్రికెట్ మ్యాచ్లను వీక్షిస్తూ ఉన్నారు. ఇంకొంత మంది ఇది నేరుగా స్టేడియం కు వెళ్లి మ్యాచ్ వీక్షించడానికి ఆసక్తిని కనపరుస్తూ ఉన్నారు అని చెప్పాలి.ఎట్టి పరిస్థితుల్లో టైటిల్ గెలవాలి అనే లక్ష్యం తో అటు తెగ కష్టపడి పోతున్నాయి అన్ని టీమ్స్ అన్న విషయం తెలిసిందే. అయితే ఇక ఇలా టైటిల్ గెలిచేందుకు తీవ్రంగా కష్టపడుతున్న కొన్ని టీమ్స్ కి మాత్రం ఊహించని ఎదురు దెబ్బలు తగులుతున్నాయ్. ఎందుకంటే జట్టులో ఉన్న కీలక ఆటగాళ్లు గాయం బారిన పడుతూ చివరికి జట్టుకు దూరమవుతున్న పరిస్థితి కనిపిస్తుంది. ఇంకొన్ని టీమ్స్ కి ఇక వ్యక్తిగత కారణాలతో ప్లేయర్లు ఇక జట్టుకు దూరమవుతున్నారు అని చెప్పాలి. ఇలా కీలకమైన ప్లేయర్లు జట్టుకు దూరమవుతున్న నేపథ్యంలో ఆయా టీమ్స్ యొక్క వ్యూహాలు తారుమారు అవుతూ ఉన్నాయి. అయితే ఇప్పటికే అడపాదడప విజయాలు సాధిస్తూ పరవాలేదు అనిపిస్తున్న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకి ఇప్పుడు మరో బిగ్ షాక్ తగిలింది. ఏకంగా ఆ టీం స్టార్ ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్ ఐపీఎల్ 17వ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. తొడ కండరాల గాయానికి చికిత్స కోసం అతను కొన్ని రోజుల క్రితం ఆస్ట్రేలియా కు వెళ్లారు. అయితే గాయం నుంచి పూర్తిగా కోలుకోక పోవడంతో ఇక ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. కాగా ఈనెల మూడవ తేదీన కోల్కతాతో జరిగిన మ్యాచ్లో చివరి సారిగా ఐపీఎల్ ఆడాడు మిచెల్ మార్ష్.

## ప్రొఫెషనల్ స్క్వాష్‌కు సౌరవ్ ఘోషల్ వీడ్కోలు




**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

భారత స్టార్ స్క్వాష్ ఆటగాడు సౌరవ్ ఘోషల్ ప్రొఫెషనల్ స్క్వాష్‌కు వీడ్కోలు పలికాడు. 37ఏళ్ల సౌరవ్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించాడు. 22ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు ఆ ప్రకటనలో తెలిపాడు. '22 ఏళ్ల క్రితం నా కెరీర్ మొదలైంది. అప్పుడు ప్రొఫెషనల్ స్క్వాష్‌లో సుదీర్ఘ కాలం ఆడతానని అనుకోలేదు. కానీ, ప్రతి దానికి ముగింపు ఉంటుంది. ప్రొఫెషనల్ స్క్వాష్ అసోసియేషన్(పిఎస్ఎ)కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నా' అని తెలిపాడు. అయితే, ఇది స్క్వాష్‌కు పూర్తిగా వీడ్కోలు పలికినట్టు కాదని, తాను దేశం తరపున మరికొంత కాలం ఆడతానని పేర్కొన్నాడు. కాగా, ఘోషల్ తన కెరీర్‌లో 10పిఎస్ఎ టైటిల్స్ సాధించాడు. అంతేకాకుండా, టాప్-10 వరల్డ్ ర్యాంకింగ్స్‌లో నిలిచిన ఏకైక భారత ఆటగాడు అతనే. వరల్డ్ డబుల్స్ చాంపియన్‌షిప్-2022లో మిక్స్‌డ్ డబుల్స్ కేటగిరీలో సౌరవ్ స్వర్ణం సాధించాడు. అదే ఏడాది కామన్వెల్త్ గేమ్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్, సింగిల్స్ కేటగిరీల్లో కాంస్యం సాధించగా.. ఆసియా క్రీడల్లో టీమ్ ఈవెంట్‌లో స్వర్ణం, సింగిల్స్‌లో రజతం గెలుచుకున్నాడు.


## గవాస్కర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్?

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**

ప్రస్తుతం ఇండియాలో ప్రేక్షకులందరికీ కూడా అదిరిపోయే ఎంటర్టైన్మెంట్ పంచుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ భారీ స్కోర్లకు వేదికగా మారిపోయింది అన్న విషయం తెలిసిందే. మునుపన్నడు లేని విధంగా ఈసారి బ్యాట్స్మెన్లు ఇక వీర విధ్వంసం సృష్టిస్తున్నారు. సిక్సర్లు ఫోర్లతో చెదిరేగిపోతూ బౌలర్లకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ఎందుకు బౌలర్ అయ్యామా అని ప్రతి ఒక్క ఆటగాడు భయపడి, బాధపడే విధంగా ఇక బ్యాట్స్మెన్ల విధ్వంసం కొనసాగుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.అద్భుతమైన ఆట తీరుతో ఆకట్టుకుంటున్న నేపథ్యంలో ప్రతి మ్యాచ్లో కూడా 200 కు పైగా స్కోర్ నమోదు అవుతూ ఉంది అని చెప్పాలి. అయితే ఒక జట్టు భారీ స్కోరు నమోదు చేస్తుంది అనుకునే లోపే ఇక మరో టీం కూడా అదే రీతిలో 200కు పైగా పరుగులు చేస్తూ ఉండటం గమనార్హం. ఒకప్పుడు ఒక జట్టు 200కు పైగా స్కోర్ చేసిందంటే అదే గొప్ప అనుకునే విధంగా ఉండేది పరిస్థితి. కానీ ఇప్పుడు 2024 ఐపీఎల్ లో ప్రతి మ్యాచ్ లోను 250 ప్లస్ స్కోర్లు నమోదు అవుతూ ఉన్నాయి. బ్యాట్స్మెన్ ల బాదుడికి అడ్డు అదుపు అనేది లేకుండా పోయింది అని చెప్పాలి.

# సందీప్ కిషన్ నయా సినిమా షురూ

జై భీమ్ న్యూస్ ,సినిమా :



సందీప్ కిషన్ నయా సినిమా షురూహీరో సందీప్ కిషన్ నటిస్తున్న తన 30వ చిత్రం కోసం 'ధమాకా' దర్శకుడు త్రినాధ రావు నక్కినతో చేతులు కలిపారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి వరుస హిట్‌లను అందించిన ప్రొడక్షన్ హౌస్ వారి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్ కోసం రంగం సిద్ధం చేస్తోంది. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని రాజేష్ దండా నిర్మిస్తుండగా, బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. మంగళవారం ఈ సినిమా గ్రాండ్‌గా ప్రారంభమైంది. ముహూర్తం షాట్‌కు విజరు కనకమేడల కెమెరా స్విచాన్ చేయగా, దిల్ రాజు క్లాప్ కొట్టారు. అనిల్ సుంకర తొలి షాట్‌కి గౌరవ దర్శకత్వం వహించారు. త్రినాధరావు నక్కిన విజయవంతమైన ప్రయాణంలో భాగమైన రచయిత ప్రసన్న కుమార్ బెజవాడ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే డైలాగ్ రైటర్‌గా పని చేస్తున్నారు. ఈ కొత్త సినిమా త్రినాథరావు నక్కిన, ప్రసన్నల మార్క్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది. రావు రమేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. త్వరలోనే ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది.

# భిన్న ఎమోషనల్ థ్రిల్లర్




జై భీమ్ న్యూస్ ,సినిమా :

భిన్న ఎమోషనల్ థ్రిల్లర్‌మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజరు కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా 'ఆరంభం'. ఈ సినిమాను ఏవీటీ ఎంటర్ టైన్‌మెంట్ బ్యానర్ పై అభిషేక్ వీటీ నిర్మిస్తున్నారు. అజరు నాగ్ వి దర్శకత్వం వహిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్ర రిలీజ్ డేట్‌ను మంగళవారం మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాను మే 10న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు తెలిపారు. అనౌన్స్‌మెంట్ నుంచి ఈ సినిమా ప్రేక్షకుల్లో ఆసక్తి కలిగిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్‌తో పాటు హీరో శ్రీ విష్ణు చేతుల మీదుగా రిలీజ్ చేసిన 'అనగా అనగా..' లిరికల్ సాంగ్‌కు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. వైవిధ్యమైన కథా కథనాలతో ఓ డిఫరెంట్ మూవీ చూసిన ఎక్స్‌పీరియన్స్‌ను ఈ సినిమా ప్రేక్షకులకు ఇవ్వబోతోంది. ఈ చిత్ర విజయంపై మేకర్స్ ఎంతో నమ్మకంతో ఉన్నారు. లక్ష్మణ్ మీసాల, బోడెపల్లి అభిషేక్, సురభి ప్రభావతి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఎడిటర్ - ఆదిత్య తివారీ, ప్రీతమ్ గాయత్రి, సినిమాటోగ్రఫీ - దేవ్ దీప్ గాంధీ కుందు, మ్యూజిక్ - సింజిత్ యెర్రమిల్లి, డైలాగ్స్ - సందీప్ అంగిడి, సౌండ్ - మాణిక ప్రభు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - వినరు రెడ్డి మామిడి.

# 'శ్రీకాంత్' కోసం ఆమిర్ గీతం

జై భీమ్ న్యూస్ ,సినిమా :

మరికొద్ది రోజుల్లో 'శ్రీకాంత్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించడానికి సిద్ధమవుతున్నాడు బాలీవుడ్ కథానాయకుడు రాజ్‌కుమార్ రావ్. తుషార్ హీరానందాని తెరకెక్కిస్తున్నారు.ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ సినిమాలోని 'పాపా కహ్తే హై..' అంటూ సాగే గీతాన్ని అగ్రకథానాయకుడు ఆమిర్ ఖాన్ విడుదల చేశారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'ఖయామత్ సే ఖయామత్ తక్' అనే చిత్రంలోని ఈ పాటను రీమేక్ చేసి 'పాపా కహ్తే హై 2.0' అనే పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఇందులో శ్రీకాంత్ చిన్ననాటి నుంచే ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నాడో చూపిస్తూ సాగుతున్న ఈ గీతం సినీప్రియుల్ని ఆకట్టుకుంటోంది.ఈ సందర్భంగా ఆమిర్ ఖాన్ ఆనాటి సంగతులను గుర్తు చేసుకుంటూ.."నా జీవితాన్ని మలుపు తిప్పిన చిత్రంలోని గీతమిది. ఈ ప్రాజెక్టు తొలినాళ్లలో మేమంతా ఇండస్ట్రీకి కొత్తవాళ్లం. నేను, దర్శకుడు మన్సూర్ ఎప్పుడూ ఈ సినిమా చూసిన కేవలం లోపాలను మాత్రమే వెతికేవాళ్లం. ఇంకా మెరుగ్గా సన్నివేశాల్ని ఎలా తీర్చిదిద్దాలి అనే చర్చ జరిగేది. ప్రేక్షకులు దీన్ని ఎలా స్వీకరిస్తారోనని భయంగా ఉండేది. కానీ.. మర్చిపోలేని బహుమతి ఇస్తుందని ఊహించలేదు. నా జీవితంలో ఎప్పటికీ ఒక మైలు రాయిలాంటి చిత్రం 'ఖయామత్ సే ఖయామత్ తక్" అని చెప్పుకొచ్చారు.

# పెళ్లి చేసుకున్న టాలీవుడ్ హీరోయిన్..

జై భీమ్ న్యూస్ ,సినిమా :

టాలీవుడ్ హీరోయిన్ అపర్ణా దాస్ పెళ్లి పీటలెక్కింది. తన ప్రియుడు నటుడు దీపక్ పరమాతో కలిసి గుడిలో ఏడడుగులు వేసింది. పెళ్లికి ముందు హల్దీ వేడుక, సంగీత్ ఫంక్షన్ ఎంతో గ్రాండ్ గా చేసుకున్న ఈ జంట.. పెళ్లి మాత్రం సంప్రదాయ పద్ధతిలో వడకంచెరిలోని ఓ గుడిలో ఎలాంటి హడావిడి లేకుండా సింపుల్ గా చేసుకున్నారు. వీరి వివాహ వేడుకకు సంబంధించిన ఫోటోస్, వీడియోస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. మలయాళీ ఇండస్ట్రీకి చెందిన అపర్ణా దాస్, దీపక్ పరమా కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్నారు. ఇటీవలే నిశ్చితార్థ వేడుక అనంతరం తమ ప్రేమ విషయాన్ని అధికారికంగా ప్రకటించిన ఈ ప్రేమపక్షులు.. ఇప్పుడు పెళ్లి వేడుకతో ఒక్కటయ్యారు. అపర్ణా దాస్ తెలుగులో ఆదికేశవ చిత్రంలో నటించింది. యంగ్



హీరో వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా నటించిన ఈలో అపర్ణా దాస్ కీలకపాత్రలో కనిపించింది. నాన్ ప్రకాశ్ తో మలయాళీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అపర్ణా దాస్. ఆ తర్వాత పలు చిత్రాల్లో కనిపించి అలరించింది. ఇక నటుడు దీపక్ పరమా మలర్వాడి అర్ట్స్ క్లబ్ తో రంగ ప్రవేశం చేసాడు. ఆ తర్వాత అనేక చిత్రాల్లో నటించిన అతడు.. ఇటీవల బాక్సాఫీస్ సంచలనం మంజుమ్మెల్ బాయ్స్ తో దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం హీరోగా వరశం పరి లో నటిస్తున్నాడు. దీపక్, అపర్ణా ఇద్దరు కలిసి మనోహరం లో నటించారు. అదే సమయంలో వీరిద్దరి లవ్ స్టోరీ స్టార్ట్ అయినట్లుగా తెలుస్తోంది. చాలా కాలంగా ప్రేమలో ఉన్న వీరిద్దరు ఇప్పుడు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. ఈరోజు (ఏప్రిల్ 24న) బుధవారం తెల్లవారుజామున గురువాయూర్ ఆలయంలో వీరి వివాహం అతి కొద్ది మంది సన్నిహితుల సమక్షంలో జరిగింది.

# సీతా కళ్యాణ వైభోగమే హిట్ ఖాయం



జై భీమ్ న్యూస్ ,సినిమా :

సీతా కళ్యాణ వైభోగమే హిట్ ఖాయంసుమన్ తేజ్, గరీమ చౌహాన్ హీరో, హీరోయిన్లుగా డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మించిన చిత్రం 'సీతా కళ్యాణ వైభోగమే'. ఈ చిత్రాన్ని ఈనెల 26న భారీ ఎత్తున విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం చిత్ర బృందం నిర్వహించిన ప్రీ-రిలీజ్‌కు యాటా సత్యనారాయణ, విజరు కనకమేడల, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, నటుడు రమణారెడ్డి, నీరూస్ ప్రతినిధి హసీం తదితరులు అతిథులుగా విచ్చేసి, చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు. సుమన్ తేజ్ మాట్లాడుతూ, 'మాలాంటి కొత్త వాళ్లను ఎంకరేజ్ చేస్తున్న మా నిర్మాత యుగంధర్‌కి థ్యాంక్స్. మా దర్శకుడు సతీష్ మంచి పాత్ర ఇచ్చారు. నీరూస్ ఇచ్చిన సపోర్ట్ వల్లే ఈ రోజు ఇక్కడి వరకు సినిమా వచ్చింది. ప్రేక్షకులు మా సినిమాను చూసి ఆదరించండి' అని అన్నారు.'సీతలాంటి పాత్ర నా కెరీర్ ప్రారంభంలోనే రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. నా మీద ప్రేమ కురిపిస్తున్న ప్రేక్షకులకు థ్యాంక్స్' అని గరిమ చౌహాన్ చెప్పారు. నిర్మాత రాచాల యుగంధర్ మాట్లాడుతూ, 'ఏ మాత్రం రెమ్యూనరేషన్ ఆశించకుండా పని చేసిన చరణ్ అర్జున్‌కు థ్యాంక్స్. డైరెక్టర్ సతీష్ సినిమా కోసం ఎంత దూరమైనా వెళుతాడు. సుమన్, గరిమ, గగన్ విహారి అందరూ అద్భుతంగా నటించారు. ఎన్ని కష్టాలు వచ్చినా రవన్న వల్లే ఈ సినిమా ముందుకు సాగింది' అని తెలిపారు. గగన్ విహారి మాట్లాడుతూ,'సీతమ్మ తల్లి పడ్డ కష్టాలు మనకు పూర్తిగా తెలియవు. ఈ చిత్రంలో నాలాంటి రావణ పాత్రతో సీత ఎలాంటి కష్టాలు పడిందో చూపించారు. నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్ర' అని తెలిపారు. ఎలా బతకాలో రామాయణం చెబుతుంది. రాముడు మామూలు మనిషి. కానీ దేవుడు అయ్యాడు. సీత ప్రేమ కోసం యుద్ధం చేయడం, రావణ సంహారం తరువాత దేవుడయ్యాడు.. ఈ ప్రేమ కథను తీయాలనే ఉద్దేశంతోనే ఈ సినిమా తీశాను. ఆడపిల్ల పుడితే అదృష్టమని అంతా అనుకుంటాం. కానీ ఆడపిల్లకు సరైన కేరాఫ్ అడ్రస్ ఉండదు. మహిళలు ఎదుర్కొనే సమస్యలను ఎమోషనల్ జర్నీగా చూపించాను. సందేశాత్మక చిత్రమని ప్రేక్షకులను బోర్ కొట్టించం.

# అపార్థం చేసుకున్నాం..

జై భీమ్ న్యూస్ ,సినిమా :

రాణీ ముఖర్జీ, కాజోల్ బాలీవుడ్ ఇద్దరి మధ్య బంధుత్వం ఉన్న సంగతి తెలిసిందే. వరుసకు వీరిద్దరు అక్కా-చెల్లెలు అవుతారు. ఇప్పుడంటే కాజోల్, రాణీముఖర్జీ చాలా క్లోజ్‌గా ఉంటున్నారు కానీ..కొన్నాళ్ల క్రితం వీరిద్దరి మధ్య మాటల్లేవు. కలిసి ఒకే సినిమాలో(కరణ్ జోహార్ మొదటి చిత్రం 'కుచ్ కుచ్ హోతా హై') నటించినా మాట్లాడుకోలేదట. దానికి గల కారణాన్ని తాజాగా రాణీ ముఖర్జీ వెల్లడించింది. అపార్థం చేసుకోవడం వల్లే తాము కొన్నాళ్ల పాటు దూరంగా ఉన్నామని చెప్పింది. 'ప్రతి ఫ్యామిలీలోనూ గొడవలు సహజం. విభేదాలకు ఏదో ఒక కారణం ఉంటుంది. కానీ కొన్ని సందర్భాల్లో ఎలాంటి కారణం లేకుండానే విడిపోతారు. అలాంటిదే మా(కాజోల్, రాణీ ముఖర్జీ) ఫ్యామిలీలో జరిగింది. మా ఇరు కుటుంబాలు విడిపోవడానికి కారణమే లేదు. అపార్థం చేసుకోవడం వల్లే మేము కొన్నాళ్ల పాటు దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇప్పుడు మా రెండు కుటుంబాలు కలిశాయి. ఏదో ఒక సందర్భంలో అందరం కలుస్తూనే ఉంటాం' అని రాణీ ముఖర్జీ చెప్పుకొచ్చింది. కాజోల్ కంటే ఆమె చెల్లి తనిషా ముఖర్జీ తనకు బాగా క్లోజ్ అని రాణీ ముఖర్జీ గతంలో



చెప్పింది. 'చిన్నప్పుడు అందరం కలిసే ఆడుకునేవాళ్లం. తనిషా, నేను ఒక జట్టు అయితే.. మా సోదరుడు, కాజోల్ మరో గ్యాంగ్. మా సీక్రెట్స్ ఏవి వారితో షేర్ చేసుకునే వాళ్లం కాదు. కాజోల్ మాత్రం ఎక్కువగా మా సోదరులతోనే ఉండేది. చిన్నప్పుడు ఆమెతో ఎక్కువగా మాట్లాడేదాన్ని కాదు' అని రాణీ ముఖర్జీ చెప్పుకొచ్చింది.

## చింత చిగురులో అద్భుత పోషకాలు..



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
చింత చిగురు.. తీపి, పులుపు, ఒగురు మిళతమై ఉండే అద్భుతమైన పోషకాలు కలిగిన ఆకు కూరగా దీనిని పేర్కొనవచ్చు. అయితే ఇది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండదు.సీజనల్ వైజ్‌గా లభిస్తుంది. సంవత్సరానికి రెండు లేదా మూడు సార్లు చింత చెట్లు పూత దశకు వస్తుంటాయి. ఈ దశకు ముందు పాత ఆకులు రాలిపోతూ.. కొత్త ఆకులు చిగురిస్తుంటాయి. వీటినే చింత చిగురుగా పేర్కొంటారు. పప్పులో, వంకాయల్లో, నాన్ వెజ్‌లో కలిపి వండుకుని తింటుంటారు. అయితే ఇందులో అనేక పోషకాలు ఉంటాయి కాబట్టి ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెప్తున్నారు. ముఖ్యంగా థైరాయిడ్ సమస్యను దూరం చేయడంలో చింత చిగురు అద్భుతంగా ఉపయోగపడుతుందట. చింత చిగురులో ఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటంవల్ల చింత చిగురును తినేవారిలో చెడు కొలెస్ట్రాల్ తొలగిపోతుంది. ఒళ్లు, కీళ్ల నొప్పులు తగ్గుతాయి. అంతేకాకుండా ఆస్కార్బిక్ యాసిడ్, విటమిన్ సి, టార్టారిక్ యాసిడ్స్ ఉండటం మూలంగా చింత చిగురును ఆహారంలో భాగంగా యూజ్ చేయడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతోపాటు చింత చిగురును నీటిలో ఉడికించి, ఆ తర్వాత ఆ కషాయంతో పుక్కిలిస్తే పంటి, గొంతు నొప్పులు తగ్గుతాయి.

## గర్భిణీ ఇలా చేస్తే శిశువుకు వైకల్యం తప్పదు..



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
మాతృత్వం అనేది స్త్రీకి ఓ గొప్ప వరం. అదృష్టం ఉంటేనేగాని అమ్మ కాలేరు అంటారు పెద్దలు. నేటికీ ఎంతోమంది సంతానం లేక బాధపడుతున్నారు. కొందరు ఒక్క బిడ్డ పుడితే చాలని, తిరగని గుడి ఉండదు, కలవని డాక్టర్ ఉండరు. అయినా ఫలితం ఉండదు. కానీ బిడ్డలు లేక కొందరు బాధపడుతుంటే, మరికొందరు తలుపుతట్టిన అదృష్టాన్ని నిర్లక్ష్యంతో కాలరాసుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. స్త్రీ గర్భం దాల్చిన తరువాత చాల జాగ్రత్తగా ఉండాలి. శారీరకంగానే కాదు మానసికంగా కూడా ఆరో గ్యంగా ఉండాలి అని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా గర్భంతో ఉన్న స్త్రీలు ఎట్టిపరిస్థితిలోనూ ఒత్తిడికి గురికా కూడదని తాజాగా లండన్‌లోని యూసీఎల్ వర్సిటీ పరిశో ధకులు చేసిన పరిశోధనల్లో తేలింది. తల్లి ఒత్తిడికి గురైతే, ఆ ఒత్తిడి ప్రభావం గర్భసంచిపై పడుతుందని తెలిపింది. దీని కారణంగా గర్భసంచిలో అతి సున్నితంగా పెరుగు తున్న గర్భస్థ శిశువు రూపురేఖలు మారిపోతాయని, ఒత్తిడి మరీ ఎక్కువైతే శిశువుకు వైకల్యం కూడా వచ్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు.

## ఐస్ క్రీమ్స్ తినాలనిపిస్తుందా..

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
కొంత మందికి చాక్లెట్స్, ఐస్ క్రీమ్స్ తినడం చాలా ఇష్టం. తప్పనిసరిగా డైలీ తింటూ ఉంటారు. అయితే వీటిని కొందరి ఉదయాన్నే తినాలనిపిస్తే, మరి కొందరికి మధ్యాహ్నం, రాత్రి సమయంలో తినాలనిపిస్తుంది.అయితే రాత్రి సమయంలో కొంతమందికి అతిగా స్వీట్స్, చాక్లెట్స్, ఐస్ క్రీమ్స్ తినాలనిపిస్తుందంట. ఇలా తినాలనిపించడం వెనుక కూడా ఓ ప్రత్యేకమైన కారణం ఉన్నదంటున్నారు నిపుణులు. ఒంటరి తనం వల్లనే నైట్ టైమ్‌లో చాక్లెట్స్, ఐస్ క్రీమ్స్ ఎక్కువగా తినాలని పిస్తుందంట. దీనికి కారణం ఒంటరితనమే అంటున్నారు నిపుణులు. లాస్ ఏంజిల్స్‌లోని కాలిఫోర్నియా యూనివర్సిటీవారు. ఒంటరిగా ఉన్న కొంతమందిని తీసుకొని పరిశోధన చేయగా,ఈ విషయం వెల్లడైందంట. ఒంటరిగా ఉండేవారిలో మాత్రం స్థూలకాయం, నిరాశ, ఆందోళన పెరుగుతున్నట్లు గుర్తించారు. ఇవి పెరగడానికి స్వీట్ క్రేవింగ్స్? కూడా ఓ ప్రధాన కారణమవుతుందని తెలిపారు. ఒంటరిగా ఉన్నప్పుడు స్వీట్స్? తినాలనే ఎక్కువగా అనిపిస్తుందని, దానివల్ల స్థూలకాయం, మధుమేహం, అతిగా తినడం వంటి సమస్యలు ఎక్కువ అవుతున్నాయని తెలిపారు. ఇది కూడా ఓ వ్యాధిలాంటిదే.. ఇది మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందంటున్నారు నిపుణులు.

# మల్టీవిటమిన్ సప్లిమెంట్స్ తీసుకుంటే జరిగేది ఇదే..!

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
నేటి కాలంలో మల్టీవిటమిన్స్ తీసుకునే ట్రెండ్ బాగా పెరిగింది. శరీరంలోని పోషకాల లోపాన్ని అధిగమించేందుకు అనేక మంది వీటిని తీసుకుంటున్నారు. దీంతో వివిధ బ్రాండ్ల మల్టీవిటమిన్‌లకు మార్కెట్‌లో ఫుల్ డిమాండ్ పెరిగింది.వీటిని ట్యాబ్లెట్లు, పౌడర్, ఎనర్జీ డ్రింక్స్ రూపంలో మార్కెట్లలో విక్రయిస్తున్నారు. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో విటమిన్లు, ప్రొటీన్లు, ఐరన్, కాల్షియం లోపం భర్తీ చేయవచ్చని భావిస్తుంటారు. కానీ మల్టీవిటమిన్ల గురించి జరుగుతోన్న ఈ ప్రచారం వల్ల చాలామంది వైద్యులను సంప్రదించకుండానే వాటిని తీసుకోవడం మొదలుపెడుతున్నారు. ఇలా నెలలు, సంవత్సరాల తరబడి వీటిని తీసుకుంటున్నారు. డైట్ సప్లిమెంట్ల మార్కెట్ రూ.43,650 కోట్లకు చేరుకుందని ×హీూ=జ గ్రూప్ తాజా నివేదిక వెల్లడిస్తోంది. 2028 నాటికి అది రూ.95,810 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేసింది. దీనికి కారణం పట్టణ ప్రాంతాల్లో మల్టీవిటమిన్ సప్లిమెంట్ల డిమాండ్ వేగంగా పెరగడమే. ఢిల్లీలోని రాజీవ్ గాంధీ ఆసుపత్రికి చెందిన డాక్టర్ అజిత్ జైన్ మాట్లాడుతూ.. నేటి సోషల్ మీడియా, గూగుల్ కాలంలో ప్రతి ఒక్కరూ తమ వైద్యాం తామే చేసుకుంటున్నారు. శరీరంలో చిన్నపాటి సమస్య వచ్చిన వెంటనే గూగుల్‌లో వెతికి మందులు తెచ్చుకుని, వాడుతున్నారు. మల్టీవిటమిన్ల విషయంలో కూడా ఇదే జరుగుతుంది. టీవీల్లో ప్రకటనలు చూసి వాటిని తీసుకునే ట్రెండ్ పెరిగింది. కానీ ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. మల్టీవిటమిన్లు తీసుకోవడం



ద్వారా సమతుల్య ఆహారం తీసుకోవడం జరగదు. ఫలితంగా మూత్రపిండాలు, కాలేయం దెబ్బతింటాయి. నిజానికి ప్రత్యేకంగా శరీరానికి మల్టీవిటమిన్స్ అవసరం లేదు. శరీరంలో ఏ విటమిన్ లోపిస్తే ఆ విటమిన్ మాత్రమే తీసుకోవాలి. ఉదాహరణకు శరీరంలో విటమిన్ ఐ లేదా దీ12 లోపం ఉంటే, అది లభించే మెడిసిన్ మాత్రమే తీసుకోవాలి. అది కూడా వైద్యులను సంప్రదించిన తర్వాత మాత్రమే వాడాలి. ఎందుకంటే మల్టీవిటమిన్లలో విటమిన్ ఎ, ఇ కూడా ఉంటాయి. ఈ విటమిన్ల లోపం చాలా అరుదుగా కనిపిస్తుంది. కానీ అవసరం లేకపోయినా వాటిని అనేక మంది తీసుకుంటూ ఉంటారు. ఫలితంగా లేనిపోని సమస్యలు వచ్చిపడతాయి. విటమిన్‌ూా అధిక మోతాదులో తీసుకుంటే వాంతులు, విరేచనాలకు కారణమవుతుంది. అలాగే విటమిన్ జు అధిక మోతాదులో తీసుకుంటే రక్తపోటులో ఆకస్మిక పెరుగుదల లేదా తగ్గుదలకు

కారణమవుతుంది. మల్టీవిటమిన్లు తీసుకునే ముందు వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఢిల్లీలోని సీనియర్ వైద్యుడు డాక్టర్ అజయ్ కుమార్ చెబుతున్నారు. పరీక్ష ద్వారా లోపం ఉన్న విటమిన్ కోసం మాత్రమే మెడిసిన్ తీసుకోవాలి. డాక్టర్ మన దేశంలో అనేక మందికి విటమిన్ డి, బి12 లోపం ఉండటం సాధారణం. ఈ విటమిన్లు లోపం ఉంటే డాక్టర్ సలహా ప్రకారం మందులు తీసుకోవాలి.

# గుండె జబ్బులు ఉన్న వారు తీపి పదార్థాలు తినొచ్చా?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
ఉరుకులు పరుగుల జీవితం.. ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం.. అయితే.. ముఖ్యంగా తీపి పదార్థాలు అనారోగ్య సమస్యలను పెంచుతు న్నాయి. వాస్తవానికి ఎక్కువ చక్కెర తినడం ఎవరికైనా చాలా హానికరం. స్వీట్లు తినడం వల్ల బరువు పెరగడం, డిప్రెషన్, చర్మ సంబంధిత సమస్యలు వస్తాయి. అయితే, హార్ట్ పేషెంట్ (హృదయ రోగులు) స్వీట్లు తినాలా అనే ప్రశ్న తరచూ తలెత్తుతుంది.. హార్ట్ పేషెంట్ తీపి పదార్థాలు తినొచ్చో లేదో ఇప్పుడు తెలుసుకోండి.. వాస్తవానికి గుండె రోగి రోగనిరోధక శక్తి చాలా బలహీనంగా ఉంటుంది. అందువల్ల స్వీట్లు తినడం వల్ల ఇతర తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. మిఠాయిలు ఎక్కువగా తినడం వల్ల ట్రైగ్లిజరైడ్స్ స్థాయి పెరుగుతుంది. ఇది ఒక రకమైన కొవ్వు పదార్థం.. ఇది గుండే సమస్యను మరింత పెంచుతుంది. అధిక మొత్తంలో చక్కెర ఉన్న ఆహార పదార్థాలను తినడం వల్ల హై బీపీ రిస్క్ పెరుగుతుంది. అధిక రక్తపోటుతో బాధపడే వారికి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కూడా ఎక్కువ అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ చక్కెర తినడం వల్ల శరీరంలో సోడియం పొటాషియం సహజ సమతుల్యత దెబ్బతింటుంది. ఇది హార్ట్ రిస్క్ ను మరింత పెంచుతుంది. తీపి పదార్థాలు పానీయాలు శరీరంలో కేలరీలను చాలా పెంచుతాయి. దీని కారణంగా పోషకాల లోపం మొదలవుతుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ స్వీట్లు తింటుంటే, అలాంటి వారు బరువు పెరుగుతారని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.బరువు పెరగడం అనేది ఒక వ్యాధి కాదు కానీ దాని కారణంగా అనేక ఇతర వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. గుండెపోటుకు అనేక కారణాలలో ఒకటి బరువు పెరగడం.. హృద్రోగులు, స్వీట్ ఎక్కువగా తినడం ఆరోగ్యానికి మంచిది కాదని.. పేర్కొంటు న్నారు. కావున సాధ్యమైనతంత వరకు తీపి పదార్థాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. మితంగా తింటే పర్వాలేదు కానీ.. ఎక్కువగా తింటే హాని తప్పదని హెచ్చరిస్తున్నారు.

# ప్రతిరోజూ ఈ నీళ్లను తాగితే.. అధిక బరువుకు బైబై చెప్పొచ్చు!

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
ప్రస్తుతం ఇప్పుడు ఎవర్ని కదిలించినా ఏదో ఒక అనారోగ్య సమస్య గురించి చెబుతూనే ఉంటున్నారు. ముఖ్యంగా చాలా మంది అధిక బరువుతో ఇబ్బంది పడుతు న్నారు. గంటలు కూర్చుని పని చేయడం, ఆహారపు అలవాట్లు మారడం, లైఫ్ స్టైల్ చేంజ్ కావడం వల్ల.. బరువు పెరుగుతు న్నారు. అధిక బరువు నుంచి విముక్తి పొందాలని చాలా రకాల ప్రయత్నాలు చేసే ఉంటారు. వాటితో పాటు ఈ చిట్కా కూడా పాటించి చూడండి. మంచి రిజల్ట్ కనిపి స్తుంది. శరీరంలో కొవ్వును కరిగించడానికి ఈ వస్తువు ఎంతో ఎఫెక్టీవ్‌గా పని చేస్తుంది. దాల్చిన చెక్క గురించి ప్రత్యేకంగా పరిచ యాలు అవసరం లేదు. దీని గురించి అం దరికీ తెలుసు. దాల్చిన చెక్క నీటిని తాగడం వల్ల ఈజీగా వెయిట్ లాస్ అవ్వొచ్చు. వీటిల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీంలోని మలినాలను బయటకు పంపు తాయి. దాల్చిన నీరు తాగడం వల్ల శరీరం మెటబోలిజం పెరుగుతుంది. దీంతో వెయిట్ లాస్ అయ్యేందుకు చక్కగా పని చేస్తుంది. ప్రతి రోజూ ఉదయం దాల్చిన చెక్క నీళ్లు తాగడం వల్ల బరువు తగ్గొచ్చు. మంచి డైట్, వ్యాయామంతో పాటు దాల్చిన చెక్క నీరు తాగితే.. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ త్వరగా కరుతుంది. ఫలితంగా స్థూలకాయం, అధిక బరువును తగ్గించుకోవచ్చు. ఈ వాటర్ తాగడం వల్ల ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా చాలా ఉన్నాయి.

# పెరుగులో ఇవి కలిపి తింటే మలబద్దకం

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**
ప్రస్తుత ఉరుకులపరుగుల జీవితంలో సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటు న్నారు. అందులో మలబద్ధకం సమస్యను ఒకటి. ఆరోగ్యంగా ఉండాలంటే మన రోజువారి ఆహారపు అలవాట్లు మెరుగుపర చడంతో పాటు, పెరుగును ఆహారంలో చేర్చుకుంటే, మలబద్ధకం నుండి ఉపశమ నం పొందడమే కాకుండా, అనేక ఇతర ప్రయోజనాలు కూడా పొందుతారు. ము ఖ్యంగా వేసవి కాలంలో డైరీప్రొడక్ట్ డైలీ డైట్ లో తప్పనిసరిగా ఉండేట్లు చూసుకోవా లి. డైరీప్రొడక్ట్స్ లో ప్రోబయోటిక్స్ అధికం గా ఉండటం వల్ల శరీరంలో వ్యాధినిరో ధకత పెంచుతుంది. అనారోగ్య సమస్యలు దూరం అవుతాయి. పెరుగులో ఉండే ప్రోలాక్టిన్ మరియు ప్రోబయోటిక్స్ ఉండ టం వల్ల ఇవి కలిపి తింటే మలబద్దకం నుండి ఉపశమనం లభిస్తుంది. మరెన్నో లాభాలు కూడా ఉన్నాయి. మలబద్ధకం నుండి విముక్తి పొందాలంటే, పెరుగుతో వీటిని తినండి. ఆరోగ్యంగా ఉండటానికి, రోజువారీ ఆహారంలో పెరుగును చేర్చుకోవ డం మంచిది, అయితే మలబద్ధకం వంటి సమస్యలను వదిలించుకోవడానికి పెరుగు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడు తుంది. క్యాల్షియం, ప్రోటీన్లు, ఫైబర్ అనేక ఇతర విటమిన్లు మరియు మినరల్స్ సమృ ద్ధిగా ఉన్న పెరుగును మీ ఆహారంలో చేర్చుకుంటే, మీరు మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం పొందడమే కాకుండా అనేక ఇతర ప్రయోజనాలను పొందుతారు. మీ ఆహారంలో పెరుగును చేర్చుకోవడం వల్ల మీ ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా మీ జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతుంది మరియు ఇది మీ జుట్టు మరియు చర్మానికి కూడా మేలు చేస్తుంది. కాబట్టి మనం పెరుగుతో పాటు ఏయే ఆహారాలతో ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చో తెలుసుకుందాం. పెరుగు ప్రోబయోటిక్ మరియు మంచి మొత్తంలో ఫైబర్



కలిగి ఉంటుంది, అయితే దోసకాయలో మంచి మొత్తంలో నీరు ఉంటుంది. ఈ రెండు విషయాల కలయిక ప్రేగులలో పేరుకుపోయిన మలాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. దీని వల్ల మలబద్ధకం ఉన్నవారు చాలా ప్రయోజనం పొందుతారు. వేయించిన జీలకర్రను గ్రైండ్ చేసి పెరుగులో కలుపుకుని అందులో కొద్దిగా రాళ్ల ఉప్పు లేదా నల్ల ఉప్పు వేసి తింటే జీర్ణశక్తి మెరుగుపడి అజీర్ణం వంటి సమస్యల నుంచి బయటపడతారు. ఈ విధంగా, మీరు మీ ఆహారంలో పెరుగును చేర్చుకుంటే, అది బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది.